www.aakshitha.com
People's voice
ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
శనివారం 7, జూన్ 2025
సంపుటి : 15
సంచిక : 219
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews
akshithatelugudaily

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure

# కొరివి దెయ్యాలను తరిమి కొట్టా...

- అదో దెయ్యాల రాజ్యసమితి
- కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- ఫామ్‌హౌజ్‌లో నిద్రపోతున్న దెయ్యాల నేత
- యాదగిరిగుట్ట పర్యటనలో సిఎం రేవంత్ విమర్శలు





వార్త 4లో

పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయిన ఘనత బిఆర్ఎస్ దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట వద్ద అపచారానికి మూల్యం చెల్లించుకున్నారు. పాపాలు చేసినందునే మీ పరిస్థితి ఆ విధంగా మారింది. తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే చెప్పారు. జవాబివ్వలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్.. దెయ్యాల రాజ్యసమితి. కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటా. అందుకు కార్యకర్తల సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

# తిరుపతిలాగా గుట్ట అభివృద్ధి

- యాదగిరిగుట్టలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం
- పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపన
- గంధమల్ల రిజర్వాయర్‌నును ఎందుకు పూర్తి చేయలేదు
- మూసీ ప్రక్షాళన చేస్తామంటే ఎందుకు అడ్డుకుంటారు




వార్త 4లో

# చీనాబ్‌పై... ఛిక్ బుక్

- చీనాబ్ రైల్వే వంతెనకు ప్రధాని మోడీ పచ్చజెండా
- రైలు బోగీలో ప్రయాణించిన మోడీ తదితరులు
- ఈఫిల్ టవర్‌కన్నా ఎత్తయిన వంతెనగా ప్రసిద్ధి
- శ్రీనగర్-వైష్ణోదేవి మధ్య నేటి నుంచి రాకపోకలు

వార్త 2లో





:ప్రపంచంలోనే ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రధాని మోడీ అట్టహాసంగా ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ తరవాత తొలిసారిగా ప్రధాని మోడీ కాశ్మీర్‌కు వెళ్లారు. శుక్రవరాం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జమ్ము కశ్మీర్‌లో పర్యటించారు.

# బనకచర్లపై సుప్రీంలో కేసు వేస్తాం

వార్త 2లో



- అబద్దాలతో కాలం గడుపుతున్న సిఎం, మంత్రులు
- ఎపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా కళ్లు తెరవరా
- కేంద్రంతో పోరాటం చేయకుండా బిజెపి సైలెంట్ అయ్యింది
- ఉద్యోగులకు డిఎపై కేబినేట్‌లో ఇంతగా చర్చలా
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు



# రూ.25 వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసు

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీం నోటీసులు

వార్త 2లో

# తుపాకి పెట్టినా నిజమే చెప్తా

- తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తే లేదు
- తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పకోలే
- కేబినేట్ ఆమోదం తరువాత త్రీమెన్ కమిటీ వేశారు
- కాళేశ్వరం నిర్ణయం మొత్తం కేసీఆర్‌దే
- జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణలో ఈటెల వెల్లడి



వార్త 2లో

# బనకచర్లపై సుప్రీంలో కేసు వేస్తాం

## అబద్దాలతో కాలం గడుపుతున్న సిఎం, మంత్రులు

## ఎపి గోదావరి, కృష్ణాలు దోచుకుంటున్నా కళ్లు తెరవరా

## కేంద్రంతో పోరాటం చేయకుండా బిజెపి సైలెంట్ అయ్యింది

## ఉద్యోగులకు డిఎపై కేబినేట్‌లో ఇంతగా చర్చలా

## ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అనుకున్నం, కానీ ఆయన్ని మించి తాత అయ్యిండు ఉత్తమ్ కుమార్ రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. ఉత్తమ్ అబద్దాలు చూస్తే గోబెల్స్ అనేవాడు ఉంటే ఉరి పెట్టుకునేవాడు అని హరీశ్‌రావు అన్నారు. దుబ్బాకలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు– బీజేపీ ఎంపీలపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ సమావేశం నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావువ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారని... దీనికి కేబినెట్‌లో అయిదు గంటల చర్చ చేశారని వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోందన్నారు. తక్షణమే మూడు డీఏలు చెల్లించాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. ఉద్యోగస్తులపై సర్కార్ కేసులు పెడుతోందన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అబద్ధాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మించిపోయారని వ్యాఖ్యలు చేశారు. ఉత్తమ్ కుమార్ ఏది మాట్లాడినా అబద్దమే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో క్రాప్ హాలిడే ప్రకటించిందన్నారు. 65 టీఎంసీల నీటిని ఉపయోగించకుండా చేసింది ఉత్తమ్ అంటూ ఆరోపించారు. నీతి ఆయోగ్ మీటింగ్‌లో ప్రధానిని రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. గోదావరి బనకచర్ల కోసం బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టు వెళ్తుందన్నారు. గోదావరి బనకచర్ల మీద బీజేపీ ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. శ్రీశైలం రైడింగ్ ప్రాజెక్టు పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ఉత్తమ్ కుమార్ రెడ్డి అడ్డుకోవాలన్నారు. కాళేశ్వరం కుప్ప కూలిందని చెప్పే రేవంత్ రెడ్డి గంధమళ్ళకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయని ప్రశ్నించారు. కాళేశ్వరం కూలిందని కాంగ్రెస్ ప్రభుత్వం గ్లోబల్ ప్రచారం చేస్తోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను స్టే తెచ్చి ఆపిందే బిఆర్ఎస్, కేసీఆర్ అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి విజయవాడకు పోయి చంద్రబాబును కలిసి బజ్జీలు తిని వచ్చిండు. అప్పటి నుంచి ఏం మాట్లాడటం లేదు. కృష్ణా నది జలాల్లో రాష్ట్ర చరిత్రలో ఎప్పుడు వాడనంత తక్కువ నీళ్లు వాడింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆంధ్రాకు దాసోహం చేసి, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లో పంటలను ఎండబెట్టింది కాంగ్రెస్. తాత్కాలిక కేటాయింపుల ప్రకారం, 65 టీ–ఎంసీలు తక్కువ వాడిన చేతగాని దద్దమ్మ ప్రభుత్వం. ఆరున్నర లక్ష ఎకరాలకు నీళ్లు ఇవ్వకపోవడమే, పంట ఎండబెట్టడమే. దీనికి సమాధానం చెప్పు, చెంపేలేసుకొని ముక్కు భూమికి రాయి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేబినెట్‌లో బనకచర్ల గురించి మాట్లాడేందుకు సమయం లేదా? ఇంతకంటే ముఖ్యమైన అంశం ఇంకోటి ఉంటదా? ఐదు గంటలు కమిషన్లు, పర్సెంటీజీలు, హైకమాండ్‌కు పంపే మూటల గురించి మాట్లాడారా? 400 టీఎంసీల గోదావరి జలాలను అక్రమంగా ఏపీ తరలిస్తుంటే గుడ్లు అప్పగించుకొని చూస్తారా? సుప్రీం కోర్టుకు వెళ్లరా, కేంద్ర మంత్రిని కలవరా, నీతి అయోగ్‌లో సీఎం ఎందుకు మాట్లాడలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు. అపెక్స్ కమిటి అనుమతి లేకుండా, అంతర్ రాష్ట్ర అనుమతి లేకుండా, గోదావరి ట్రిబ్యునల్ అనుమతి లేకుండా ప్రాజెక్టు కడుతుంటే ఎందుకు మౌనం. చంద్రబాబును ఎదురించే దమ్ము సత్తా లేదా, ఎందుకు లాగులు తడుస్తున్నాయి. ఎందుకు సుప్రీం కోర్టుకు వెళ్లరు, ఎందుకు ప్రధానిని ప్రశ్నించరు. బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారు. పూర్తిగా ఏపీకి దాసోహం అయిపోయారు. రాష్ట్రం స్పందించకుంటే సుప్రీం కోర్టుకు బిఆర్ఎస్ వెళ్తుందని చెప్పినం. ఇప్పటికీ ఆ మాటకు కట్టు–బడి ఉన్నామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. లేఖలు రాసి చేతులు దులుపుకుంటన్నారు. అఖిల పక్షాన్ని కేంద్రం వద్దకు తీసుకువెళ్లాలి, జంతర్ మంతర్ వద్ద ధర్నా చేద్దాం పదండి. కృష్ణా నదిలో న్యాయమైన వాటా కిందకి వదిలింది మీరు, గోదావరి బనకచర్ల కడుతుంటే చేతులు కట్టు–కొని చూస్తున్నది మీరు, శ్రీశైలం రైట్ కెనాల్ లైనింగ్ జరుగుతుంటే ఆపకుండా చూస్తున్నది మీరు, బిఆర్ఎస్ లైనింగ్ పనులు ఆపిస్తే ఇప్పుడు మీరు వచ్చాక మొదలు పెట్టారు. తక్షణం ఆ పనులను నిలిపి వేయించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రానికి అన్యాయం జరుగుతుంటే బిజేపీ పెదవి విప్పడం లేదు. గోదావరి బనకచర్ల మీద బిజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు ఎందుకు మాట్లాడటం లేదు. రాష్ట్ర ప్రయోజనాలు బిజెపికి పట్టవా? బనకచర్ల ద్వారా తెలంగాణ గోదావరిలో వాటా కోల్పోయే పరిస్థితి? శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ పూర్తి అయితే రోజుకు 90వేల క్యూసెక్కుల చొప్పున తరలిస్తారు. బిజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు కండ్లు తెరవండి. ఏపీ నీటి దోపిడిని అడ్డుకోవాల్సిన కేఆర్ఎంబీ చంద్రబాబు అడుగులకు మడుగులు ఒత్తుతున్నది. శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ అక్రమ పనులు ఆపడం లేదు? గోదావరి బనకచర్ల అక్రమ ప్రాజెక్టును ఆపడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టు అంటే కాళేశ్వరంలో అంతర్భాగం. కాళేశ్వరం కూలితే గంధమల్లకు నీళు ఎలా వస్తాయి రేవంత్ రెడ్డి. గంధమల్లకు ఎట్ల కొబ్బరి కాయ కొడుతున్నవు. గంధమల్ల, మల్లన్నసాగర్, రంగనాయర్ సాగర్, మిడ్ మానేర్, ఎల్లంపల్లి.. ఇదంతా కాళేశ్వరం కాదా రేవంత్ రెడ్డి. కుప్పకూలింది అని ప్రచారం చేసావు. కాళేశ్వరం కూలితే గంధమల్లకు గోదావరి జిలాలు ఎట్ల వస్తాయి. నువ్వు ఇన్ని రోజులు చేసిన ప్రచారం శుద్ధ తప్పు అని తేటతెల్లమైంది. నువ్వు చేసింది అదంతా గోబెల్స్ ప్రచారం అరని తేలిందన్నారు. మూసీలో గోదావరి నీళ్లు పోస్తా అంటవు, ఎట్ల సాధ్యమైతది రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# చీనాబ్‌పై...చిక్ బుక్

## చీనాబ్ రైల్వే వంతెనకు ప్రధాని మోడీ పచ్చజెండా

## రైలు బోగీలో ప్రయాణించిన మోడీ తదితరులు

## ఈఫిల్ టవర్‌కన్నా ఎత్తయిన వంతెనగా ప్రసిద్ధి

## శ్రీనగర్–వైష్ణోదేవి మధ్య నేటి నుంచి రాకపోకలు

**శ్రీనగర్, అక్షిత ప్రతినిధి :**







:ప్రపంచంలోనే ఎత్తైన చినాబ్ రైల్వే వంతెనను ప్రధాని మోడీ అట్టహాసంగా ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ తరవాత తొలిసారిగా ప్రధాని మోడీ కాశ్మీర్‌కు వెళ్లారు. శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జమ్ము కశ్మీర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ కేంద్రం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి చీనాబ్ రైలు వంతెనను ప్రధాని ప్రారంభించారు. జెండా ఊపి రైల్వే వంతెనపై రాకపోకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైల్వే బ్రిడ్జిపై పరుగులు తీసిన కోచ్‌లో ప్రధాని ప్రయాణించారు. ఆయన వెంట కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా కూడా ఉన్నారు. భారత దేశం మరో అద్భుత కట్టడానికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. చీనాబ్ నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మాణం జరిగింది. చీనాబ్ రైల్వే బ్రిడ్జిగా పిలువబడుతున్న ఈ బ్రిడ్జి శుక్రవారం ఉదయం ప్రారంభం అయింది. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఉదమ్‌పూర్.. శ్రీనగర్.. బారాముల్లా రైల్ లింక్ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు.. ఈ చినాబ్ రైల్వే వంతెన ఈఫిల్ టవర్ కంటే ఎత్తుగా ఉంటుంది. ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెన చినాబ్ సొంతం. అలాంటి రైల్వే వంతెనను ప్రధాని మోడీ శుక్రవారం జాతికి అంకితం చేశారు. రూ.46వేల కోట్లతో ఈ ప్రాజెక్టును నిర్మించారు. శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైలును కూడా జెండా ఊపి ప్రారంభించారు. వంతెన కారణంగా ఈ మార్గం ప్రధానంగా పర్యాటరంగాన్ని మరింత ఆకర్షించనుంది. శ్రీ మాతా వైష్ణో దేవి ఆలయాన్ని వందలాది మంది యాత్రికులు దర్శిస్తుంటారు. ఈ రైల్వే వంతెన ప్రారంభంతో పర్యాటకరంగంగా మరింత పుంజుకోనుంది. ఈ చినాబ్ బ్రిడ్జి 1,315 మీటర్లు విస్తరించి ఉంది. కఠినమైన వాతావరణాన్ని కూడా ఈ వంతెన తట్టు–కోగలదు. ఈ ప్రాంతం భూకంపం జోన్ 5లో ఉంది. ఇంజనీర్లు అత్యంత అద్భుతంగా ప్రణాళికలు వేసి ఈ బ్రిడ్జిని నిర్మించారు. గంటకు 260 కిలోమీటర్ల వేగంతో ప్రచండమైన గాలులు వీచినా ఈ వంతెనకు ఏం కాదు. బలమైన గాలులు తట్టుకునే విధంగా నిర్మించారు. ఇక వంతెన నిర్మించడానికి దాదాపు 30,000 టన్నుల ఉక్కును ఉపయోగించారు. ప్రస్తుతం ఇదే ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే ఆర్చ్ వంతెనగా నిలుస్తుంది. చీనాబ్ వంతెన నిర్మాణం 2002లో వాజ్‌పేయ్ హయాంలో ప్రారంభించగా 2022లో మోడీ హయాంలో పూర్తయ్యింది. ఉధంపూర్–శ్రీనగర్–బారాముల్లా రైలు మార్గం ప్రాజెక్టులో భాగంగా ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించి విజయవంతంగా ముగించారు. శనివారం నుంచి శ్రీ మాతా వైష్ణో దేవి కత్రా రైల్వే స్టేషన్ నుంచి శ్రీనగర్ వరకు వందే భారత్ రైళ్లు పరిగెత్తనున్నాయి. ప్రధాని ప్రారంభించిన చీనాబ్ రైల్వే బ్రిడ్జి ప్రత్యేకతల విషయానికి వస్తే.. ఇది ఈఫిల్ టవర్ కంటే చాలా ఎత్తైనది. ఈఫిల్ టవర్ ఎత్తు 330 మీటర్లు మాత్రమే. కానీ, ఈ బ్రిడ్జి ఏకంగా 359 మీటర్ల ఎత్తులో ఉంది. ఈ బ్రిడ్జి పొడవు 1,315 మీటర్లు. కట్టింగ్ ఎడ్జ్ ఇంజనీరింగ్ టెక్నాలజీతో దీన్ని నిర్మించారు. ఈ బ్రిడ్జి గంటకు 266 కిలోమీటర్ల వేగంతో గాలి వీచినా కూడా ఏమాత్రం చెక్కు చెదరదు. ఈ బ్రిడ్జిలో ఆసక్తికరమైన మరో ప్రత్యేకత ఏంటంటే.. ఆ బ్రిడ్జి బ్లాస్ట్ రెసిస్టంట్ స్టీలు, కాంక్రీట్‌తో తయారు అయింది. బాంబు దాడులను సైతం బ్రిడ్జి తట్టుకుని నిలబడగలదు.

# కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలి

## తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తే లేదు

## కంఠంపై తుపాకి పెట్టినా నిజాలే చెబుతా

## తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టుకు మహారాష్ట్ర ఒప్పుకోలే

## కేబినేట్ ఆమోదం తరువాత త్రీమెన్ కమిటీ వేశారు

## కాళేశ్వరం నిర్ణయం మొత్తం కేసీఆర్‌దే

## జస్టిస్ ఘోష్ కమిషన్ విచారణలో ఈటెల వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



కాళేశ్వరం రిపోర్ట్ త్వరగా బయట పెట్టాలని.. రిపోర్ట్ విషయంలో తాత్సారం చేస్తే వదిలే ప్రసక్తి లేదని బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. కాళేశ్వరం విచారణ అనంతరం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. కంఠంపై తుపాకీ పెట్టినా ఈటెల నిజమే మాట్లాడుతారని స్పష్టం చేశారు. ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు డిజైన్లు, నిర్మాణంతో సంబంధం ఉందా అని కమిషన్ అడిగిందని.. తనకేం సంబంధం లేదని చెప్పానన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్‌పై అధికారం ఉండేదా అని అడగ్గా.. తనకు ఎలాంటి అధికారం లేదని చెప్పినట్లు తెలిపారు. కాళేశ్వరం నిర్మాణం క్వాలిటీ– గురించి ఇంజనీర్లు చూసుకోవాలని.. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హరీష్ నాయకత్వంలో కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మంత్రివర్గ ఉపసంఘం, సీడబ్ల్యూసీ రిపోర్ట్ ఆర్థిక శాఖ ముందు పెట్టారని తెలిపారు. నిజాయితీగా ఉండాలని కోరే పార్టీ బీజేపీ అని ఎంపీ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు సృష్టికర్త కేసీఆర్ అని ఆయనే చెప్పుకున్నారని.. ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన ఆనాటి ప్రభుత్వానిదే అని స్పష్టం చేశారు. కాళేశ్వరంపై నిర్ణయం తీసుకుంది కేసీఆర్ అని.. అప్పుడు ఆయనే బాస్ అన్నారు. 25 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ పార్టీలో ఉన్నా విలువలతో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణలో మొట్టమొదటి ఆర్థిక మంత్రిగా పనిచేశానన్నారు. తెలంగాణ సాధించుకుంది నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసమని చెప్పారు. 2006లో తుమ్మిడిహట్టి రూ.16 వేలు ఉంటే 2015లో రూ.38 వేల కోట్లకు పెరిగిందన్నారు. తుమ్మిడిహట్టి దగ్గర కట్టాలని అనుకున్నా మహారాష్ట్ర ఒప్పుకోలేదన్నారు. మూడు బ్యారేజీలు సీడబ్ల్యూసీ రిపోర్ట్, టెక్నికల్ కమిటీ– ఆధ్వర్యంలో కట్టారన్నారు. మూడు బ్యారేజీలు సబ్ కమిటీ, టె–క్నికల్ కమిటీ రిపోర్టు ఆధారంగా కట్టారని వెల్లడించారు. మొదట రూ.63వేల కోట్ల అంచనాతో ప్రారంభం అయితే.. రైతుల డిమాండ్ మేరకు రూ.82 వేల కోట్లకు పోయిందన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ ఏ పర్పస్ కోసం పెట్టారని కమిషన్ ప్రశ్నిస్తే.. కాళేశ్వరం కార్పొరేషన్‌కు ఫైనాన్స్ శాఖకు సంబంధం లేదని చెప్పినట్లు తెలిపారు. 'మా బతుకులో నిబద్ధతతో ఉంది... నా గొంతుపై తుపాకీ పెట్టినా నిజాలే మాట్లాడతా. ఎవరు పిలిచినా ఎక్కడైనా నిజాలే చెప్తా. కొందరు బట్టకాల్చి మీదేస్తే నాకేమీ కాదు' అని అన్నారు. మూడు బ్యారేజీలు రూ.10వేల కోట్ల లోపే అని చెప్పారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను త్వరగా బయటపెట్టాలని.. నిజమైన దోషులు ఎవరో ప్రభుత్వం తేల్చాలని రాజేందర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ విచారణ కొనసాగుతోంది. శుక్రవారం బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కమిషన్ ముందు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓపెన్ కోర్టులో ఈటెలతో అంతా నిజమే చెప్తానని కమిషన్ ప్రమాణం చేయించింది. అనంతరం కమిషన్ ప్రశ్నలు సంధించింది. కమిషన్ ముందు 113వ సాక్షిగా మాజీ మంత్రి హాజరయ్యారు. దాదాపు 40 నిమిషాల పాటు– విచారణ సాగింది. బ్యారేజీల నిర్మాణం, కాళేశ్వరం కార్పొరేషన్, డీపీఆర్‌పై మొత్తం 19 ప్రశ్నలను కమిషన్ సంధించింది. కేబినెట్ నిర్ణయం తీసుకున్న తర్వాతే మూడు బ్యారేజీల నిర్మాణం మొదలుపెట్టామని చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ఒప్పుకోలేదని తెలియజేశారు. మహారాష్ట్ర ఒప్పుకోకపోవడంతో 150 నుంచి 148 కుదించామన్నారు.

# రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసు

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్

## కేటీఆర్‌కు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ చేసిన రూ.25వేల కోట్ల అవినీతి ఆరోపణల కేసులో సుప్రీం నోటీసులిచ్చింది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంలో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీశ్ చంద్రశర్మతో కూడిన ధర్మాసనం పిటిషన్‌ను విచారించింది. మూసీ ప్రక్షాళన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందంటూ కేటీఆర్ గతంలో ఆరోపణలు చేశారు. దీంతో కేటీఆర్ చేసిన ఆరోపణలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ.. ఉట్నూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నేత ఫిర్యాదుతో కేటీఆర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. తనపై నమోదైన కేసును కొట్టివేయాలని గతంలోనే కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్‌పై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టి వేస్తూ తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుగుణ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరుగగా.. పిటిషన్‌పై సమాధానం చెప్పాలంటూ కేటీఆర్‌కు సుప్రీం ధర్మాసనం నోటీసులు జారీ చేసింది.

# బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ నరసింహా

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**



బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహా జిల్లాలోని ముస్లిం సోదరి, సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా పరిధిలోని ఈద్గలు, మసీద్ ల వద్ద రక్షణ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తీసుకోవడం జరిగినది, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రధాన చౌరస్తాలో పోలీసు పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలందరు సోదర భావంతో తమ పండగలు సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు. సామాజిక మధ్యమాలు ఫేస్బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ మొదలగు వాటిలో ఇతరులను కించపరిచే విధంగా పోస్టులు చేయరాదని ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా పోస్టులు పెట్టరాదు అని ఎస్పీ గారు తెలిపారు. సోషల్ మీడియా పై పోలీసు వారి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎవరైనా అనుచిత పోస్టులు పెడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. శాంతి భద్రతలు పరిరక్షించడంలో పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# బిల్డర్ పై బ్లాక్మెయిల్ పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**రాజేంద్రనగర్, అక్షిత ప్రతినిధి**

బిల్డర్ పై బ్లాక్మెయిల్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. వివరాళ ప్రకారం మణికొండ మున్సిపాలిటీ అల్కాపూర్ కాలనీలో సీనియర్ సిటిజన్స్ వారు ముకుమ్మడిగాఏకమై తమను ఎవరూ ఏమీ అనరు అనే ధైర్యంతో బిల్డర్ ను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వీళ్లు. ఆ బిల్డర్ దగ్గర ఫ్లాట్ బుక్ చేసుకుని, ఎక్కువ డబ్బులు తిరిగి రాబట్టేందుకు ప్లాన్ చేసిన ఈ సీనియర్ సిటిజన్స్ ఓ గ్రూప్ గా ఏర్పడి బిల్డర్ ను బెదిరిస్తున్నారు. బిల్డర్ కార్యాలయానికి వెళ్లి సెక్యూరిటీతో గొడవపడ్డారు. వాట్సాప్ లోనూ బిల్డర్ ను దూషిస్తూ మెసేజ్ లు పంపుతున్నారు. సీనియర్ సిటిజన్స్ అనే ముసుగులో ఓ గ్యాంగ్ లా తయారై ప్రొఫెషనల్ గా ఉండే బిల్డర్స్ పై దౌర్జన్యం చేస్తున్నారు. అల్కాపురి కాలనీలో ఇలాంటివి గతంలో ఎప్పుడూ చూడలేదని పలువురు స్థానికులు వాపోతున్నారు. వీరిని చట్టపరంగానే ఎదుర్కోవాలని బిల్డర్ భావిస్తున్నారు. దౌర్జన్యం చేస్తున్న ఈ సీనియర్ సిటిజన్స్ గ్యాంగ్ పై పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న ముఠాలు అరెస్టు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

నకిలీ పురుగుల మందు అమ్ముతున్న రెండు ముఠాల నుండి పోలీసులు సుమారు 63లక్షల 62వేల రూపాయల విలువ గల నకిలీ, కాలం తీరిన పురుగు మందులు, 166 కిలోల నకిలీ విత్తనాలు, 8వందల లీటర్ల గడ్డి మందుతో పాటు, నకిలీ పురుగు మందుల తయారీకి అవసమయిన సామగ్రితో పాటు ఏడు సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడిస్తూ..పోలీసులకు అందిన పక్కా







సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ మరియు పరకాల పోలీసులు,వ్యవసాధికారులు సంయుక్తంగా కలిసి ప్రధాన నిందితుడు నాగారం చెందిన మాబొయిన తిరుపతి ఇంటిపై పోలీసులు దాడి చేసి నకిలీ, కాలం తీరిన పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుడిని పోలీసులు విచారించగా నిందితుడు ఇచ్చిన సమచారంతో పోలీసులు హైదరాబాద్‌లో మోహిదీపట్నం ప్రాంతంలో నకిలీ పురుగు మందులు తయారు చేస్తున్న గొదాంపై దాడి చేసి పోలీసులు సుమారు 57లక్షల 44వేల రూపాయల నకిలీ,కాలం తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకోవడంతో పాటు జయదీప్ గౌతం, ఆదిత్య,కుమార స్వామిలను పోలీసులు అరెస్టు చేసారు. మరో సంఘటనలో పోలీసులకు అందిన సమాచారంతో గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎల్కతుర్తి హవేలీ ప్రాంతంలో బెరి రెడ్డి మర్రి రెడ్డి ఇంటిపై దాడి చేసి ఒక కిలో నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకొని నిందితుడిని పోలీసులు విచారించగా నిందితుడు ఇచ్చిన సమాచారం సంగారెడ్డి జిల్లా చింతల చేరువు గ్రామానికి చెందిన తుమ్మగుండ్ల సందీప్ రెడ్డి, తుమ్మగుండ్ల విజయ్ జోసెఫ్ ఇండ్ల సుమారు 6లక్షల 18వేల రూపాయల విలువ గల 166 కిలోల నకిలీ విత్తనాలతో పాటు 8వందల లీటర్ల గడ్డి మందును పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచన టాస్క్‌ఫోర్స్ ఏసిపి మధుసూధన్, పరకాల, మామూనూర్ ఏసిపి వెంకటేష్ లు సతీష్ బాబు, ఇన్స్‌స్పెక్టర్లు బాబులాల్,సార్లరాజు,రంజిత్, పరకాల ఇన్స్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, ఏఏఓ సల్మాన్ పాషాతో పాటు, టాస్క్‌ఫోర్స్,పరకాల పోలీస్ స్టేషన్లకు చెందిన ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.ఈ మీడియా సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

# సమగ్ర వ్యవసాయ విధానం ద్వారా అధిక లాభాలు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**వరగల్, అక్షిత బ్యూరో:**

కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ యాత్ర కార్యక్రమాన్ని చెన్నారావు పేట మండలం అమీన్‌బాద్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ముఖ్యంగా నీటి వనరులు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వరిని తొందరగా విత్తడం వలన అధిక దిగుబడి సాధించవచ్చని, తెగుళ్ల మరియు చీడ పీడలప్రభావం తగ్గించవచ్చని అలాగే ముందుగా వరి కోయవచ్చని వివరించారు. అలాగే, సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు వాడాలని అలాగే రసాయన ఎరువులు మరియు పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలన్న సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి , శాస్త్రవేత్తలు డా. రాజు శతీష్ చంద్ర , స్థానిక మండల రెవిన్యూ అధికారి ఫణికుమార్ , మండల వ్యవసాయ అధికారి గోపాల్ రెడ్డి తో పాటు రైతులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.భూభారతి రెవెన్యూ సదస్సుల పరిశీలించిన కలెక్టర్ చెన్నారావుపేట మండలం అమినాబాద్ లో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సును జిల్లా కలెక్టర్ సత్య శారద పరిశీలించారు..ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ ఫణి కుమార్, నాయబ్ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఇంటెలిజెన్స్ ఎస్ఐగా గురుకుల విద్యార్థి లక్ష్మీనారాయణ








## స్ఫూర్తినిస్తున్న వల్లభి యువ కెరటం చేకూరి లక్ష్మి నారాయణ

## సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులకు మార్గదర్శకంగా గ్రామీణ విద్యార్థి

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

ఖమ్మం జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో చదివిన చేకూరి లక్ష్మీనారాయణ అంచలంచెలుగా ఎదిగి హైదరాబాదులో ఇంటిలిజెన్స్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామానికి చెందిన ఈ యువ కెరటం గ్రామీణ విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. చిన్నప్పటి గురువు గుంజులూరి వీరస్వామి మార్గదర్శకత్వంలో అన్నపురెడ్డిపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో సీటు సాధించి పదవ తరగతి వరకు క్రమశిక్షణతో చదివి ఎదిగారు. పాఠశాల స్థాయిలో గురువులు ప్రిన్సిపల్ సి వి సుబ్బారావు, ఫిజికల్ డైరెక్టర్లు వెంకట్ రెడ్డి, జి శ్రీనివాస్ ల ప్రత్యేక ప్రోత్సాహంతో పదిసార్లు జాతీయస్థాయిలో ఛాంపియన్గా నిలిచి అప్పటి గురుకుల సెక్రెటరీ డిఆర్ గార్గ్ చేతుల మీదుగా ఉత్తమ గురుకుల క్రీడాకారుడిగా పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు. ఫిజికల్ డైరెక్టర్ జి శ్రీనివాస్ లక్ష్మీనారాయణ కోసం సొంత ఖర్చులతో స్పెషల్ డైట్ ఇవ్వడంతో అన్ని క్రీడాంశాలలో జాతీయస్థాయిలో ఉత్తమ ఫలితాలను సాధించారు. తండ్రి రాములు చిన్నతనంలోనే మరణించినప్పటికీ తల్లి సక్కుబాయి , తమ్ముడు వీరబాబులు తాము కష్టించి పనిచేసి ప్రత్యేక శ్రద్ధతో ఆర్థిక వనరులు కల్పించి లక్ష్మీనారాయణకు వెన్నుదన్నుగా నిలిచారు. ఫిజికల్ డైరెక్టర్ జి శ్రీనివాస్ హుస్నాబాద్ గురుకుల జూనియర్ కళాశాలకు బదిలీ కావడంతో లక్ష్మీనారాయణ గురువు మీద ఉన్న అభిమానంతో అదే కళాశాలలో ఇంటర్ విద్యను చదివి అక్కడ కూడా జాతీయస్థాయి క్రీడలలో చాంపియన్గా నిలిచారు. డిగ్రీ విద్యను ఖమ్మంలోని ఎస్ఆర్అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్నప్పుడు మూడు సంవత్సరాల పాటు యూనివర్సిటీ ఛాంపియన్గా నిలిచి కేయూ వైస్ ఛాన్సర్ విద్యావతి చేతుల మీదుగా ఛాంపియన్షిప్ పురస్కారాన్ని అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎం ఏ హిస్టరీ చదువుతున్నప్పుడు సైతం ఆల్ ఇండియా యూనివర్సిటీ గేమ్స్ లో తన క్రీడా ప్రతిభతో ఛాంపియన్గా నిలిచి ఆ తర్వాత పోలీస్ రిక్రూట్మెంట్ లో పోలీస్ కానిస్టేబుల్ గా కొత్తగూడెంలో ఉద్యోగంలో చేరాడు. 2010లో హైదరాబాదుకు బదిలీ అయి హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి పదోన్నతిపై హైదరాబాదులో ఇంటెలిజెన్స్ ఎస్ఐగా బాధ్యతలు చేపట్టారు. వల్లభి గ్రామంలో పోలీస్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న వంగూరి పాపారావు , ఇతర ఉద్యోగులను ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా ఎదగాలనే తపనతో లక్ష్మీనారాయణ అంచలంచెలుగా ఎదిగి ప్రస్తుతం సర్కిల్ ఇన్స్పెక్టర్గా పదోన్నతి పొందారు. పోలీసు డిపార్ట్మెంట్ లోనే పనిచేస్తున్న తన సతీమణి సరస్వతి , ఇద్దరు కూతుర్లు మహాలక్ష్మి, శ్రీ మహాలక్ష్మి వెన్నంటి అందిస్తున్న సహకారంతో పోలీస్ డిపార్ట్మెంట్లో తన విధులను అంకితభావంతో నిర్వహిస్తూ ఉన్నతాధికారుల వద్ద ప్రశంసలు పొందుతున్నారు. రాష్ట్ర మొదటి డిజిపి అనురాగ్ శర్మ , రెండవ డిజిపి మహేందర్ రెడ్డి చేతుల మీదుగా విశిష్ట ఉత్తమ సేవా పతకాలను అందుకుని పోలీస్ ఉద్యోగులకు చేకూరి లక్ష్మీనారాయణ స్ఫూర్తినిచ్చారు. గ్రామీణ విద్యార్థులకు , వల్లభి గ్రామ యువత ఉన్నతంగా ఎదిగేందుకు , ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు తాను సంపూర్ణ సహకారం అందించే లక్ష్యంతో కృషి చేస్తానని లక్ష్మీనారాయణ తెలిపారు.

# భూ భారతి తో రైతుల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...!!

**జనగామ/ బచ్చన్నపేట/ నర్మెట్ట, అక్షిత ప్రతినిధి:**

భూభారతి (ఆర్. వో. ఆర్) చట్టంతో రైతుల సమస్యలకు శాశ్వతంగా పరిష్కార మార్గాలు చూపుతాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.శుక్రవారం భూభారతి రెవెన్యూ సదస్సు ల నిర్వహణ తీరును పరిశీలించేందుకు కలెక్టర్ నర్మెట మండలం వెల్దండ గ్రామపంచాయతీ ను, బచ్చన్నపేట మండలం కోన్నె గ్రామంలోని హై స్కూల్ ను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడారు... వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులు పూర్తి చేసేటప్పుడు తమ సమస్యలను వివరించి చెప్పినప్పుడే పరిష్కారం లభిస్తుంది అన్నారు.దరఖాస్తు వ్రాసేటప్పుడు తగిన ఆధార పత్రాలను అధికారులకు చూపించాలని రైతులకు తెలియజేశారు.రెవెన్యూ అధికారులు కూడా రెవెన్యూ సదస్సులను సమర్థవంతంగా నిర్వహించాలని, రైతుల సమస్యలను పూర్తి వివరాలతో రికార్డులలో నమోదు చేయాలని తెలిపారు. సదస్సుకు వచ్చే ప్రతి ఒక్కరి వద్ద దరఖాస్తు స్వీకరించాలన్నారు. ఉదయం 9 నుండి సాయంత్రం 4 గంటల వరకు అధికారులు తప్పనిసరిగా విధులలో ఉండాలని అవసరమైతే సాయంత్రం 6 గంటల వరకు ఉండి రైతు సమస్యలను పరిష్కరించాలన్నారు. దరఖాస్తు చేయడం కోసం వచ్చే వారికి హెల్ప్ డెస్క్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రైతులకు తెలియజేశారు.రైతుల సమస్యలను పరిష్కరించాలన్నదే ప్రభుత్వ చేయమని అన్నారు. ఈ సదస్సులో ఆర్డిఓ గోపి రామ్, నర్మెట, బచ్చన్నపేట తాసిల్దార్ లు రామానుజాచారి, ఫణి కిషోర్ రెవెన్యూ సిబ్బంది, ఉన్నారు.

# ఘనంగా లక్ష్మయ్య జన్మదిన వేడుకలు

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి :-**

సీనియర్ జర్నలిస్ట్ తెలంగాణ సాక్షి ఎడిటర్ తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం నాడు మండల కాంగ్రెస్ తో పాటు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మండల గ్రామ నాయకులు శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే బాన సంచాలు పేల్చారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై .నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్, మున్సిపల్ అధ్యక్షుడు పేరాల వీరేష్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరు అంబేద్కర్, కృష్ణ నాయక్, రాము గౌడ్, అలాగే ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు ప్రజా వాయిస్ ఎడిటర్ బి వెంకటేశ్వర్లు, ఎండి రెహమాన్ , ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బానోతు రాములు నాయక్, ఉపాధ్యక్షులు షేక్ చాంద్ పాషా, బేతు ప్రవీణ్, కొత్త గట్టు రాజు, కొమ్ము ప్రవీణ్, ఓరుగంటి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.



# నేషనల్ మెరిట్ స్కాలర్షిప్ కు ఎంపికైన సిరిపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

సిరిపురం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు బింగి నవ్యశ్రీ, కడారి లింగస్వామి నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్) కు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. పురుషోత్తం రెడ్డి తెలిపారు. వీరికి నెలకి వెయ్యి రూపాయల చొప్పున తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్ పూర్తి అయ్యే వరకు నాలుగు సంవత్సరాలు స్కాలర్షిప్ వస్తుందని తెలిపారు.ఇటీవల విడుదలైన పదవతరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించారు.ఇదే స్ఫూర్తితో తోటి విద్యార్థులు బాగా చదవాలని గ్రామ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ బడులో చదివించాలని కోరారు. మండలంలో స్కాలర్షిప్ సాధించిన ఘనత సిరిపురం పాఠశాలకు దక్కడం సంతోషం అన్నారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# అణు రియాక్టర్‌లతో పొంచి ఉన్న ప్రమాదం

## సంపాదకీయం...

**అణు ఇంధన రంగంలో అమెరికన్ ప్రైవేటు పెట్టుబడులకు మార్గం సుగమం చెయ్యడానికి వీలుగా మోడీ ప్రభుత్వం మన చట్టాలను సవరించేందుకు సిద్ధపడుతున్నదని తదితర వార్తా పత్రికలు వెల్లడిచేశాయి. అణు ఇంధన ప్లాంట్ల నిర్మాణానికి అవసరమైన యంత్ర సాధనాల దిగుమతులతో పాటు ప్రతిపాదిత ప్లాంట్ల యాజమాన్య హక్కుల విషయమై కూడా చట్టాలలో మార్పులు తీసుకు రావడానికి కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని వార్తా మాధ్యమాలు వివరించాయి. అణు ప్రమాదాలు సంభవిస్తే పౌర నష్టాలను భరించడానికి ఉద్దేశించిన 2010 నాటి చట్టం, అణు ఇంధన శక్తి చట్టం-1962లో సర్కారు వారు సవరణలు తీసుకు రానున్నారని ఆ వార్తా కథనాలు సూచిస్తున్నాయి. పార్లమెంట్‌ను ఉద్దేశించి నిర్మలా సీతారామన్ చేసిన బడ్జెట్ ప్రసంగంలో ఉదహరించినట్లు అణు ఇంధన రంగంలో ప్రైవేటు పెట్టుబడులు అవసరం అయ్యాయని, కొత్తగా నెలకొల్పనున్న చిన్న తరహా అణు రియాక్టర్ల కేంద్రాల (యస్.యం.ఆర్) యాజమాన్య హక్కులు ప్రైవేట్ సంస్థలకు దఖలు పరచడానికి అనువుగా 1962 నాటి అణు ఇంధన శక్తి చట్టాన్ని కూడా మోడీ సర్కారు సవరించే అవకాశం ఉన్నదని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక నివేదించింది.**



అణు ఇంధనానికి సంబంధించిన రెండు చట్టాలలో తీసుకురానున్న సవరణలు ఎవరికి ప్రయోజనం కలిగిస్తాయన్న ప్రశ్నతో పాటు అణుశక్తి కేంద్రాల స్థాపనలో మన దేశానికి లేని, అమెరికా దగ్గర ఉన్న ప్రత్యేకమైన నైపుణ్యం ఏమిటని కూడా మనం ప్రశ్నించాలి. అణుశక్తి ఉత్పత్తిలో అమెరికన్ ప్రైవేటు కంపెనీలు ఈ మధ్య కాలంలో సాధించిన మనం ఎరుగని ప్రత్యేక ప్రగతి ఏమన్నా ఉన్నదా? ఉంటే తప్పకుండా మనం అలాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి మన పౌర నష్టాల పరిహార చట్టాన్ని పలుచన చేస్తున్నాం అన్నా%ా%దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఈ నాటి వరకు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అణు ఇంధన రంగాన్ని ప్రైవేటు యాజమాన్యానికి అప్పగిస్తున్నాం అన్నా అర్థం ఉండేదేమో. అలాంటి అవకాశాలు ఏమీ లేకుండానే మనం అమెరికన్ ప్రైవేటు వ్యాపార ప్రయోజనాల కోసం ఇంత ఉదారంగా మినహాయింపులు ఇవ్వడానికి దేనికి తహతహలాడుతున్నాం? ప్రజా ప్రయోజనాలకు, భద్రతకు నికరమైన రక్షణ కల్పించే చర్యలు చేపట్టకుండా హానికరమైన ఉత్పత్తుల తయారీకి ప్రైవేటు పరిశ్రమలకు అనుమతి ఇచ్చిన మూలంగా చవిచూసిన దారుణ పర్యవసానాలు ఏమిటో భోపాల్ విష వాయువుల ప్రమాదానంతరం మనం అనుభవించాం. చెర్నో బిల్ (రష్యా), ఫుకుషిమా (జపాన్) అణు కేంద్రాలలో ప్రమాదాలు సంభవించినప్పుడు, ఆ ప్రమాద తీవ్రత భోపాల్ విష వాయు ఉదంతం మాదిరి స్థానికానికే పరిమితం కాకుండా జాతీయంగా, అంతర్జాతీయంగా కూడా పెను ప్రభావం చూపిస్తాయి. ఆ ప్రభావాలు సుదీర్ఘ కాలంపాటు వెంటాడతాయి. ఇప్పుడు ఒక్కో ప్రశ్నకు తగిన జవాబు ఏమిటో పరిశీలిద్దాం. ప్రస్తుతం అమెరికన్ ప్రైవేటు అణు పరిశ్రమలు మన దేశానికి ఆధునిక సాంకేతిక ఉత్పత్తి పరిజ్ఞానాన్ని అందివ్వనున్నాయా? మన దగ్గర లేని ఏ సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవడానికి మనం రూపొందించుకున్న పౌర నష్ట పరిహారాల చట్టాన్ని సడలించాలనుకుంటున్నాం? మనం ఉదారంగా ఏ అమెరికన్ కంపెనీలకు ఇంత భారీ రాయితీలు ఇవ్వడానికి సిద్ధపడుతున్నాం? అమెరికా గత 25 సంవత్సరాలలో కేవలం మూడంటే మూడు, అణు కేంద్రాలను నెలకొల్పి వినియోగంలోకి తెచ్చుకున్నది. టెన్నిస్ వ్యాలీ అధారిటీ ఆధ్వర్యంలో వాట్స్ బార్ యూనిట్-2ను 2016లో వినియోగంలోకి తీసుకు వచ్చింది. తదనంతరం జార్జియాలో ఓగ్‌టెల్ యూనిట్1, యూనిట్2 పేరిట మరో రెండు అణు కేంద్రాలను వరుసగా 2023, 2024 సంవత్సరాలలో వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ మూడు అణు కేంద్రాలను 'వెస్టింగ్ హౌస్' అనే ప్రైవేటు అమెరికన్ కంపెనీ నెలకొల్పింది. 2023లో వినియోగంలోకి వచ్చిన ఓగ్ టెల్ యూనిట్ 1 నిర్మాణం పూర్తి చేయ్యడానికి 'వెస్టింగ్ హౌస్' కంపెనీకి పదిహేనేళ్ళ సమయం పట్టింది. నిర్మాణ వ్యయం తొలి అంచనాల కన్నా రెట్టింపయి 37 బిలియన్ డాలర్లు ఖర్చు చేయాల్సి వచ్చింది. దక్షిణ కరోలినా రాష్ట్ర ఎలక్ట్రిక్ అండ్ గ్యాస్ అధారిటీ కూడా ఇదే 'వెస్టింగ్ హౌస్' కంపెనీకి రెండు ఎ.పి 1000 యూనిట్ల అణు కేంద్రాల నిర్మాణానికి కాంట్రాక్ట్ ఇచ్చింది. ఈ రెండు కేంద్రాలు 2020 నాటికి వినియోగంలోకి రావాలి. కానీ వెస్టింగ్ హౌస్ కంపెనీ ఈ అణు కేంద్రాల నిర్మాణానికి 9 బిలియన్ డాలర్లు ఖర్చు చేశాక ఇక తమ వల్ల కాదని చేతులు ఎత్తేసింది. ఆర్థిక సమస్యల రీత్యా దివాళా తీసి తిరిగి దివాళా చట్టం చాప్టర్ 11 కింద రక్షణ పొంది 2018లో మరలా ఉనికిలోకి వచ్చింది. అణు కేంద్రాల నిర్మాణంలో పక్కా డిజైన్లు, పటిష్టమైన ప్రణాళిక, పరిమిత వ్యయం, నిర్ధారిత సమయంలో ప్రాజెక్టులు పూర్తి చేయడం అమెరికన్ కంపెనీలకు పెట్టింది పేరనేది కేవలం ప్రచార పటాటోపం అని వెస్టింగ్ హౌస్ రుజువు చేసింది. అణు కేంద్రాల నిర్మాణంలో బాగా పేరు మోసిన రెండు అమెరికన్ ప్రైవేటు కంపెనీలైన జి.ఇ, వెస్టింగ్ హౌస్‌లు దివాళా తీసిన కంపెనీలే. జి.ఇ కంపెనీ అణు విభాగాన్ని జపాన్‌కు చెందిన హిటాచీ కంపెనీ స్వాధీనం చేసుకుంటే, ఉత్తర అమెరికాలో అతి పెద్ద ఇంధన వ్యాపార సంస్థ అయిన కెనడాకు చెందిన బ్రూక్‌ఫీల్డ్ కంపెనీ వెస్టింగ్ హౌస్ అణు విభాగాన్ని స్వాధీనం చేసుకున్నది. ఒకసారి దివాళా ఎత్తి జాపాన్, కెనడా దేశాల స్వాధీన పెట్టుబడులతో తిరిగి వాణిజ్య కార్యకలాపాల కోసం తెరిచిపెట్టిన ఈ రెండు కంపెనీలు అణు కేంద్రాల నిర్మాణంలో మన దేశానికి కొత్తగా ఏం ఒరగబెడతాయి? మధ్య తరహా అణు కేంద్రాల (యస్.యం.ఆర్) గురించి అమెరికా ఊదరగొట్టుడు ప్రచారం చేస్తుంటే, మోడీ ప్రభుత్వం వంత పాడుతున్నది. సంకేతికంగా చూస్తే ఈ రియాక్టర్లు కొత్తగా ఎలాంటి ప్రధానమైన మార్పులు తీసుకొచ్చేవి కాదు. ఉత్పత్తి సామార్థ్యాన్ని తగ్గించి, భవిష్యత్తులో అవసరాలకు తగినట్లు ఇలాంటివి ఎన్ని కావాలంటే అన్ని నెలకొల్పుకోవచ్చు అంటూ కేద్ర ప్రభుత్వం చేస్తున్న సమర్థింపు వాదనలు పసలేనివి. 300-500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి నిర్దేశించిన ఈ అణు కేంద్రాలు సర్కారు వారు వాదిస్తున్నట్లు చిన్న చిన్న (అణు) విద్యుత్ కేంద్రాలు కాదు. భారీ అణు విద్యుత కేంద్రాలు నెలకొల్పడానికి భారీగా వ్యయం చెయ్యాల్సి వస్తుంది. దాని మూలంగా ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తికి అయ్యే ఖర్చు అధికంగా ఉంటుంది. అదే యస్.యం.ఆర్ ల ద్వారా అయితే ఉత్పత్తి ఖర్చు తగ్గతుంది అనే వాదన కూడా కేవలం ఊహ మాత్రమే.

## బస్తి దవాఖాన వద్ద హెల్త్ క్యాంప్ ప్రారంభం..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధిలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఒక మార్పు అభివృద్ధికి మలుపు నినాదంతో మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ వి . సాయినాథ్ మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్ కి దుండిగల్ పురపాలక పరిధి దొమ్మర పోచంపల్లి లోని బస్తీ దవాఖానా వద్ద హెల్త్ క్యాంప్ నిర్వహించినారు,అదేవిధంగా ప్రతి ఒక్కరూ ఇంటి నందే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చేసి మీ ఇంటికి వచ్చే స్వచ్ఛత ఆటోకి అందించాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేయవద్దని అలా వేసిన వారిపైన జరిమానా విధిస్తామని, మున్సిపల్ స్వచ్ఛ ఆటో నుంచి వచ్చి చెత్తను మున్సిపల్ డంపింగ్ యార్డ్ వద్ద ఉన్నటువంటి డి ఆర్ సి సి వద్ద తడి చెత్త పొడి చెత్తగా వేరుచేసి తడి చెత్తను కంపోస్ట్ చేయడం



జరుగుతుంది పొడి చెత్తను రీసైక్లింగ్ కి పంపియడం జరుగుతుంది, మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వర్షాకాలంలో భాగంగా ముందస్తుగా శుభ్రపరచాలని, దోమల వ్యాప్తి చెందకుండా ముందుగా యాంటీ లార్వా మందును నీళ్లు నిలువ ఉన్న ప్రదేశాలలో చల్లాలని అదే విధంగా సాయంత్రం వేళలో ఫాగింగ్ చేయాలని, ప్రతి ఒక్కరూ శ్రమదానంలో భాగంగా మున్సిపల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా అందరూ మొక్కలు నాటాలని, మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి పబ్లిక్ టాయిలెట్లు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని, అదేవిధంగా మున్సిపల్ రోడ్స్ మరియు డ్రైనేజీలు రిపేర్లు చేయాలని వివరించినారు, ఈ కార్యక్రమం లో కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్. మున్సిపల్ ఇంజనీర్ సురేందర్ నాయక్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్,వార్డ్ ఆఫీసర్లు మెప్మా మహిళ గ్రూప్ సభ్యులు, పాల్గొన్నారు..



## కొరివి దెయ్యాలను తరిమి కొట్టా...

**అదో దెయ్యాల రాజ్యసమితి**

**కవిత వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం**

**ఫామ్‌హౌజ్‌లో నిద్రపోతున్న దెయ్యాల నేత**

**యాదగిరిగుట్ట పర్యటనలో**

**సిఎం రేవంత్ విమర్శలు**

**భువనగిరి..యాదగిరిగుట్ట అక్షిత బ్యూరో :**

పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేకపోయిన ఘనత బిఆర్ఎస్‌దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట వద్ద అపచారానికి మూల్యం చెల్లించుకున్నారు. పాపాలు చేసినందునే మీ పరిస్థితి ఆ విధంగా మారింది. తమ పార్టీలో దెయ్యాలు చేరాయని ఆ పార్టీ నాయకురాలే చెప్పారు. జవాబివ్వలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్.. దెయ్యాల రాజ్యసమితి. కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటా. అందుకు కార్యకర్తల సహకారం కావాలని రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు దోచుకున్న వాళ్లా నన్ను ప్రశ్నించేది. వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని పట్టించు కోలేదు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారు. రూ.8లక్షల కోట్లు- అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీశారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టన పెట్టుకున్నారు. పేదలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రూ.20లక్షల కోట్లు ఉంటే రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయలేదు అంటూ నిప్పులు చెరిగారు. యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు నిద్రించేలా.. ఆటోలు నడిచేలా చేస్తాం. 60 కిలోల బంగారంతో ఆలయ గోపురం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. టీటీడీ బోర్డు మాదిరిగా తెలంగాణలోనూ వైటీడీ ఏర్పాటు చేశాం. యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తాం. ఎవరు అడ్డంపడినా సరే.. మూసీ ప్రక్షాళన చేసి నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. సబర్మతి, గంగా నదులు ప్రక్షాళన చేసుకోవచ్చు.. మూసీ నదిని మాత్రం ప్రక్షాళన చేయకూడదా అని ప్రశ్నించారు. సభలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

### తిరుపతిలాగా గుట్ట అభివృద్ధి

**యాదగిరిగుట్టలో యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం**

**పలు అభివృద్ధి పనులకు సిఎం రేవంత్ శంకుస్థాపన**

**గంధమల్ల రిజర్వాయర్‌నును ఎందుకు పూర్తి చేయలేదు**

**మూసీ ప్రక్షాళన చేస్తామంటే ఎందుకు అడ్డుకుంటారు**

గంధమల్ల రిజర్వాయర్‌నును గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పూర్తిచేయలేకపో యిందని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. యాదగిరిగుట్ట పేరును గత ప్రభుత్వంలో



యాదాద్రిగా మార్చారని, మేం వచ్చాక మళ్లీ ప్రజలంతా పిలుచుకునే యాదగిరిగుట్టగా మార్చామన్నారు. తిరుమల మాదిరిగా యాదగిరిగుట్ట ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని సీఎం రేవంత్ వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. తుర్కపల్లి మండలంలో 66 వేల ఎకరాల ఆయకట్టు లక్ష్యంగా నిర్మించబోతున్న గంధమల్ల రిజర్వాయర్ కు శంకు స్థాపన చేశారు. అలాగే ఇంటిగ్రేటెడ్ స్కూల్, యాదగిరిగుట్ట మెడికల్ కాలేజ్, వేద పాఠశాల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. కొలనుపాక-కాల్వపల్లి హైలెవెల్ వంతెన, మోటకొండూరులో ఎంపీపీ, మండలాఫీసు, పోలీస్ స్టేషన్ భవనాలకు కూడా శంకు స్థాపన చేశారు. అయితే.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. యాదగిరిగుట్టలో యూనివర్సిటీని ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. మూసీనది ప్రక్షాళన చేస్తామని ఆనాడే చెప్పామని, సబర్మతి, గంగా, యమున ప్రక్షాళన చేస్తున్నప్పుడు మూసీ ఎందుకు ప్రక్షాళన చేయకూడదని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. ఎర్రవల్లి, మొయినాబాద్, జన్వాడ ఫాంహౌస్‌లు లాక్కుంటామని మేం అనడం లేదని, గోదావరి జలాలతో మూసీ ప్రక్షాళన చేస్తామనే అంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లో మూసీ పక్కన ఉన్నవారి ఇళ్లను కూలుస్తున్నామని దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. మూసీ పక్కన ఉన్నవారంతా మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లా నుంచి వచ్చినవారే అని ఆయన అన్నారు. వారికి వెయ్యి ఎకరాలు కేటాయిస్తామని చెప్పామని, 50 వేలు జేబులో లేని మందుల సామేల్‌ను 50వేల మెజార్టీతో నల్గొండ జిల్లా ప్రజలు గెలిపించారని సీఎం రేవంత్ అన్నారు. అలాగే యాదాద్రి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం తిరుమలాపూర్ ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో పాల్గొన్న రేవంత్ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు తెలియచెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మీద రేవంత్ విమర్శలు, సెటైర్లు సంధించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


## ఆట



# విజయంతో అన్నీ విప్పేసిన టాప్ బ్యూటీ..

**అక్షిత ప్రతినిధి :**

దాదాపు 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్ 2025) ట్రోఫీని కైవసం చేసుకుంది. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఫైనల్‌లో 6 పరుగుల తేడాతో విజయం సాధించి తమ చిరకాల కోరికను నెరవేర్చుకుంది. ఈ విజయంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న బెంగళూరు జట్టు అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సంబరాల్లో భాగంగా బెంగళూరులో జరిగిన విజయోత్సవాల్లో తొక్కిసలాట చోసుకుని 11 మంది ప్రాణాలు కోల్పోగా.. 60 మంది వరకు గాయపడ్డారు. ఈ వ్యవహారం ప్రస్తుతం క్రికెట్, రాజకీయ వర్గాలను కుదిపేస్తోంది. తొక్కిసలాటకు బాధ్యులను చేస్తూ సీటీ పోలీస్ కమీషనర్‌తో పాటు కొందరు ఉన్నతాధికారులను కర్ణాటక ప్రభుత్వం సస్పెండ్ చేసింది. అలాగే ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ప్రతినిధులు, ఆర్సీబీ ప్రతినిధులను అరెస్ట్ చేయాల్సిందిగా అధికారులను సీఎం సిద్ధరామయ్య ఆదేశించారు. ఈ వ్యవహారంపై కర్ణాటకలో విపక్షాలు ప్రభుత్వంపై మండిపడుతున్నాయి. ఆర్సీబీ ఏదో ప్రపంచకప్ గెలిచి స్వదేశానికి వచ్చినట్లుగా సన్మానాలు, సత్కారాలు, విజయోత్సవాలు ఎందుకు చేశారని నెటిజన్లు మండిపడుతున్నారు క్రికెట్‌కు ఉన్న పాపులారిటీ దృష్ట్యా దేశంలో మెగా టోర్నీలు జరిగినప్పుడు సోషల్ మీడియా సెలబ్రెటీలు, కొందరు హీరోయిన్లు తాము బీచ్‌లో అర్ధనగ్నంగా తిరుగుతామని, టాప్ విప్పేస్తామని సవాళ్లు విసురుతుంటారు. ఐపీఎల్ విషయంలోనూ ఇలాంటి వారు కొందరు తయారయ్యారు. కొద్దిరోజుల క్రితం కేరళకు చెందిన అంకిత అనే ఓ సోషల్ మీడియా సెలబ్రెటీ కూడా ఇదే రకమైన ఛాలెంజ్ చేసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు అభిమాని అయిన అంకిత ఫైనల్లో తన ఫేవరెట్ జట్టు గెలవడంతో సంబరాలు జరుపుకుంది. సవాల్ మేరకు తన ఛాతి, నడుము భాగం కనిపించేలా బ్రాతో ఉన్న ఫోటో తీసి దానిని సోషల్ మీడియాలో పెట్టింది అంకిత. అయితే అసలు ఫోటో కాదని, నకిలీది అంటూ నెటిజన్లు ట్రోలింగ్‌కు దిగడంతో అంకిత స్వయంగా వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. కొందరు గతంలో ఉన్న విభేదాలతో తనను టార్గెట్ చేశారని మండిపడింది. నా అభిమాన జట్టు గెలిస్తే ఏం చేస్తానని చెప్పానో ఆ మాటను నిలబెట్టుకున్నానని అంకిత క్లారిటీ ఇచ్చింది. అచ్చం ఇదే తరహాలో ట్రోలింగ్ బారినపడింది మరో సోషల్ మీడియా స్టార్. కాశ్మీర్‌కు చెందిన కృతిక సోనీ అలియాస్ శివానీ కాశ్మీరీ ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తూ పాపులర్ అయ్యింది. సోషల్ మీడియా ఖాతాలో ఈమెకు బాగా ఫాలోవర్స్ ఉన్నారు.



# రోహిత్ శర్మనే నాకు ఆదర్శం

## యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్

**అక్షిత ప్రతినిధి :**

టీమిండియా క్రికెట్‌లో కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఇటీవల టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్, గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో తన భావాలను బహిరంగంగా పంచుకున్నాడు. ఈ సమావేశంలో గిల్‌తో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా పాల్గొన్నారు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో జరిపిన ఈ సమావేశంలో శుభ్‌మన్ కీలక వ్యాఖ్యలు చేశాడు.గిల్మాట్లాడుతూ,రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్ల కెప్టెన్‌గా ఉంటానని టీమిండియా నయా సారథి తెలిపాడు. టీమిండియా టెస్ట్ కెప్టెన్సీ సవాల్‌తో కూడుకున్నదని, ఈ ఛాలెంజ్‌ను స్వీకరించేందుకు తాను సిద్దంగా ఉన్నానని చెప్పాడు. కెప్టెన్‌గా ప్రత్యేకమైన శైలిని అనుసరించానని స్పష్టం చేశాడు. ఆటగాళ్లలో భద్రతభావాన్ని కలిగిస్తానన్నాడు. ఇంగ్లండ్ పర్యటన నేపథ్యంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తో కలిసి శుభ్‌మన్ గిల్ గురువారం మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఇంగ్లండ్ పర్యటనను ఉద్దేశించి ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు. గిల్ మాట్లాడుతూ,వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో లేకపోతే అతని స్థానాన్ని భర్తీ చేయగల ఆటగాళ్లు జట్టులో ఉన్నారని గిల్ తెలిపాడు. 'భారత జట్టులో నాణ్యమైన పేసర్లు ఉన్నారు. మా పేస్ విభాగం బలంగా ఉంది. మా పేసర్లు ఎలాంటి స్థితిలోనైనా రాణించి జట్టును గెలిపించగలరు.కెప్టెన్‌గా నేను ప్రత్యేకమైన శైలిని అనుసరించను. రోహిత్ శర్మ తరహాలోనే ఆటగాళ్లకు అండగా ఉంటూ వారితో వాళ్ల బలాలు, బలహీనతల గురించి చర్చిస్తా.

# రఫేల్ విమానాల తయారీ ఇక్కడే

## హైదరాబాద్‌లో ఫ్యూజ్‌లేజ్ తయారీ టాటా ఏవియేషన్-డసో మధ్య కుదిరిన ఒప్పందం

**హైదరాబాద్,**

ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన రఫేల్ యుద్ధ విమానాలకు అవసరమైన ఫ్యూజ్‌లేజ్(విమానం బాడీకి సంబంధించిన ప్రధాన విడిభాగం)లు హైదరాబాద్‌లో తయారు కానున్నాయి. ఫ్యూజ్‌లేజ్‌ల ఉత్పత్తికి సంబంధించి రఫేల్ మాతృ సంస్థ డస్సాల్ట్(డసో) ఏవియేషన్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్(టీఏఎస్ఎల్)లు ఇందుకు సంబంధించి ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.ఇది దేశీయ ఏరోస్పేస్ తయారీ సామర్థ్యాలను బలోపేతం చేయడంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా సరఫరా చేయడానికి ఈ ఒప్పందం మరో ముందడుగు కానున్నది. ఈ ఒప్పందంలో భాగంగా మొదటి ఫ్యూజ్‌లేజ్ 2028 నాటికి సిద్ధమవుతుందని, ఈ యూనిట్‌లో నెలకు రెండు ఫ్యూజ్‌లేజ్‌లు తయారుకానున్నాయి. వీటి తయారీ కోసం హైదరాబాద్‌లో టీఏఎస్ఎల్ ఓ అత్యాధునిక ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది.

## బీఆర్ఎస్ హయాంలోనే..

టీఏఎస్ఎల్ 2007 నుంచి ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ రంగ ఉత్పత్తులను తయా రు చేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ హయాంలో 2018లో ఆదిభట్లలో ప్రత్యేక అధునాతన తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేసి తమ కార్యకలాపాలను భారీగా విస్తరించింది. సికోర్స్కీ ఎయిర్‌క్రాఫ్ట్ కార్పొరేషన్ భాగస్వామ్యంతో సికోర్స్కీ ఎస్-92 హెలీకాప్టర్ల క్యాబిన్‌లను ఇక్కడ తయారు చేస్తున్నారు. అలాగే, లాక్‌హీడ్ మార్టిన్, ఎయిర్‌బస్ డిఫెన్స్ అండ్ స్పేస్, బోయింగ్ తదితర కంపెనీల భాగస్వామ్యంతో అనేక విమాన విడిభాగాలను ఇక్కడ ఉత్పత్తి అవుతున్నాయి.బోయింగ్ భాగస్వామ్యంతో అపాచీ హెలీకాప్టర్ల కోసం ఫ్యూజ్‌లేజ్‌లను తయారు చేస్తున్నారు. జీఈ ఏరోస్పేస్ మరియు సఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్, సీఎఫ్ఎం ఎంటర్నేషనల్ జాయింట్ వెంచర్ కోసం విమానాల ఇంజిన్ భాగాలను తయారుచేస్తున్నారు. మొరాకోసహా పలు ఆఫ్రికన్ దేశాలకు రక్షణ ఉత్పత్తులను సరఫరా చేసేందుకు టీఏఎస్ఎల్ ఒప్పందాలు చేసుకున్నది.'మొదటిసారిగా, రఫేల్ ఫ్యూజ్‌లేజ్ లు ఫ్రాన్స్ వెలుపల ఉత్పత్తి కానుండటం ఇదే తొలిసారి. భారత్‌లో మా సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంలో ఇది నిర్ణయాత్మక దశ. దేశీయ ఏరోస్పేస్ పరిశ్రమలోని ప్రధాన కంపెనీల్లో ఒకటైన టీఏఎస్ఎల్‌సహా మా స్థానిక భాగస్వాముల విస్తరణకు ధన్యవాదాలు. నాణ్యమైన సేవలకు, సైనిక అవసరాలు తీర్చేందుకు దోహదపడుతుంది.

## ఎరిక్ ట్రాఫియర్, డస్సాల్ట్ ఏవియేషన్ సీఈవో

దేశీయ ఏరోస్పేస్ ప్రయాణంలో ఈ భాగస్వామ్యం అత్యంత కీలకమైనది. రఫేల్ ఫ్యూజ్‌లేజ్ ఉత్పత్తి టాటా అడ్వాన్స్ డ్ సిస్టమ్స్ సామర్థ్యాలపై పెరుగుతున్న నమ్మకానికి, మాపట్ల డస్సాల్ట్ ఏవియేషన్‌కు ఉన్న విశ్వాసానికి నిదర్శనం. ప్రపంచ వేదికలకు మద్దతు ఇవ్వగల ఆధునిక, బలమైన ఏరోస్పేస్ తయారీ పర్యావరణ వ్యవస్థను స్థాపించడంలో దేశం సాధించిన అద్భుతమైన పురోగతిని కూడా ఇది ప్రతిబింబిస్తుంది.




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# కుక్‌ను బెదిరించిన మస్క్

## తన ఆఫర్‌ను కాదన్నందుకు పగబట్టి ప్రతీకారం

**టెక్సాస్/క్యాలిఫోర్నియా,**

యాపిల్ సీఈవో టిమ్ కుక్‌ను, స్పేస్‌ఎక్స్ వ్యవస్థాపక అధినేత ఎలాన్ మస్క్ బెదిరించిమరీ బలవంతంగా ఓ డీల్‌ను కుదుర్చుకోవాలనుకున్నారు. గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజం యాపిల్, స్పేస్ టెక్నాలజీ దిగ్గజం స్పేస్‌ఎక్స్ మధ్య శాటిలైట్ స్పెక్ట్రమ్ రగడ నడుస్తున్న విషయం తెలిసిందే. మరి దీని వెనుక అసలు ఏం జరిగిందో తెలుసా? ఆ వివరాల్లోకి వెళ్తే.. అది 2022. ఐఫోన్ 14ను మార్కెట్‌కు పరిచయం చేయడానికి కొద్ది వారాల ముందు యాపిల్ సంస్థకు స్పేస్‌ఎక్స్ వ్యవస్థాపక అధినేత ఎలాన్ మస్క్ ఓ క్రేజీ ఆఫర్ చేశారు.ఐఫోన్‌కు తన సంస్థ స్పేస్‌ఎక్స్ శాటిలైట్ కనెక్టివిటీని అందిస్తుందని, అయితే అందుకు 5 బిలియన్ డాలర్లు చెల్లించాలని, ఏడాదిన్నర తర్వాత ఏటా 1 బిలియన్ డాలర్ల చొప్పున చెల్లిస్తూ పోవాలన్నదే ఆ ఆఫర్. ఇందుకు యాపిల్‌ను ఎలాగైనా ఒప్పించాలనుకున్న మస్క్.. ఆ సంస్థ సీఈవో కుక్‌కు ఆలోచించుకొనేందుకు 72 గంటల సమయం ఇచ్చారు. ఈ క్రమంలోనే తన ఆఫర్‌ను కాదంటే ఐఫోన్లకు పోటీగా మరో ప్రత్యామ్నాయ సర్వీస్‌ను తెస్తానని బెదిరించారు.



# బోరంపేట్ విలేజ్ లో మన ఊరు. మన బడి..

### బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు.





**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ పురపాలక పరిధి భౌరంపేట్ లో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భౌరంపేట్ తాజా మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు, విద్యార్థుల చదువు కొరకు తనవంతుగా అన్ని సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలను, ఉచిత యూనిఫామ్స్ పంపిణీ చేస్తుందన్నారు. మరియు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కూడా ఉచితంగా అందిస్తుందన్నారు. అలాగే ప్రభుత్వం అందచేసే అన్ని రకాల వసతులను ప్రతీ ఒక్కరికీ తెలియచెప్పడమే ఈ బడిబాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ కాలం సేవ 11 ఏళ్లు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



చేర్యాల బిజెపి మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ అమృత కాలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 ఏళ్లు చేర్యాల మండల కార్యశాల కార్యక్రమం స్థానిక వాసవి గార్డెన్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీఎల్ఎన్ రెడ్డి విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలని అలాగే భారత ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పథకాలను గ్రామంలో ఉన్న ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలని దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమారాణి , బిజెపి సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు సురేష్ గౌడ్ , బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు , ముచ్చంతుల సిద్ధారెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు , నాయకులు మడికొండ శ్రీనివాసరావు, వడ్లకొండ వెంకటేశం, ఆవుల అజిత్ యాదవ్, మాచర్ల ప్రవీణ్ గౌడ్ ,బూత్ అధ్యక్షులు చల్ల బాల్ రెడ్డి, బయ్యారపు యాదగిరి,గోపాల్ రెడ్డి, కల్వ కృష్ణమూర్తి, నిమ్మ లక్ష్మారెడ్డి, యాసరేని లక్ష్మీపతి, రవీందర్ రెడ్డి, మారబోయిన మహేష్, జాలిగామ రమేష్, గుంటి రాములు,బొంకూరి భాను ప్రకాష్ రెడ్డి, గర్నపల్లి రాజు, పండుగ రాకేష్, మన్నే మహేష్, ఎండి సలీం, బొజ్జ కృష్ణ, మెరుగు శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణీలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పంపిణీ విషయంలో ఆరు సార్లు వేలి ముద్ర కు బదులు ఒకే సారి వేలి ముద్రతో బియ్యం పంపిణీ చేసే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని శభాష్ గూడెం గ్రామంలో శుక్రవారం గ్రామ సిపిఎం శాఖ సమావేశం దాసరి కనకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో అరుణ్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా,ఒకేసారి మూడు నెలల రేషన్ ఇవ్వడం,ఆరు సార్లు వేలి ముద్రలు పెట్టడం వల్ల రేషన్ లబ్ధిదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ను పటిష్ఠ పరిచి సరైన సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని రేషన్ లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా రేషన్ పంపిణీ చేయాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటి సభ్యులు నాగపురి కనకయ్య, శాఖ కార్యదర్శి ధండ్ల రమేశ్,మాజీ శాఖ కార్యదర్శులు గందాల బాలు, దాసరి కనకయ్య, పార్టీ సభ్యులు బండకింది సంపత్, బొడ్డు నగేష్, బొడ్డు ప్రకాష్, గోలుసుల సురేష్, ధండ్ల కొమురయ్య, గంధాల క్రిష్ణ, పరమేష పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ తల్లి జాతరకు సర్వం సిద్ధం

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

మండలంలోని రామాపురం గ్రామం లో బంగారు మైసమ్మ తల్లి జాతర శనివారం, ఆదివారం జరుగుతుందని జాతర నిర్వహకులు తెలిపారు. శనివారం దున్నపోతు ఊరేగింపు, ఆదివారం జాతర కార్యక్రమం నిర్వహించనునట్లు తెలిపారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కలు చెల్లించు కోనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో



నిర్వాహకులు శ్యామ్, సైదులు, లక్ష్మణ్,శంకర్, శ్రీకాంత్, రాంబాబు, పెద్ద మాదిగ శ్రీను, బక్కయ్య,ముత్యాలు, నాగార్జున, శ్రీను,గోపి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే తత్వాన్ని పౌరసమాజం అలవర్చుకోవాలి

### - చచ్చిపోవడానికి సిద్ధమైన వాడు సైనికుడు
### -పౌర సమాజ సైనికుడు జర్నలిస్టు
### 25వేల ఆర్టీఏ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చా
### -కేంద్ర సమాచార మాజీ కమిషనర్, నల్సార్ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్
### - అనేక మంది అభాగ్యులకు అండగా గజ్వేల్ ప్రెస్ క్లబ్
### -సమాజాభివృద్ధికి కృషి చేసే జర్నలిస్టులను సమాజం కాపాడుకోవాలి
### - టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు ఖాజా విరాహత్ అలీ







**గజ్వేల్, అక్షిత ప్రతినిధి :**

ప్రశ్నించే తత్వాన్ని పౌరసమాజం అలవర్చుకోవాలని కేంద్ర సమాచార మాజీ కమిషనర్, నల్సార్ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్ అన్నారు. గజ్వేల్ ప్రెస్ క్లబ్ 25 ఏళ్ల వేడుక సందర్భంగా జగదేవపూర్ మండల కేంద్రంలోని కేశిరెడ్డి ప్రవీణ్ రెడ్డి గార్డెన్స్ లో "జర్నలిస్టులు-విలువలు-పౌర సమాజం పాత్ర" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ౕ% ఏకే-47 తుపాకి కాలిస్తే చావడం లేదా చంపడం మాత్రమే జరుగుతుందని, ఒక ప్రశ్న కోట్లాది మందిని ఆలోచింపజేస్తుందని తెలిపారు. చచ్చిపోవడానికి సిద్ధమైన వాడు సైనికుడైతే%ౕ% పౌర సమాజ సైనికుడు జర్నలిస్టు అని అన్నారు. సమాచార కమిషనర్ గా 25 వేల ప్రశ్నలకు జవాబులు ఇచ్చానని, జర్నలిస్టుగా ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా వార్తలు రాశానని గుర్తు చేశారు. తెలంగాణ కోసం 75 ఏళ్ల పోరాటం ఫలించడంలో తన పాత్ర కూడా ఉందని, రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్-3ని కేంద్ర ప్రభుత్వానికి గుర్తు చేసింది తానేనని చెప్పారు. తెలంగాణ సిద్దించిన పేట సిద్దిపేట అని, 70 సంవత్సరాల నుంచి పోరాటం చేసిన ఘనత ప్రజలదేనన్నారు. ?దేశంలో సమాజం ముఖ్యం%ౕ% దేశంలో సమాజం ఉందా..? అని ప్రశ్నించారు. ఫస్ట్ ఎస్టేట్, రెండవ ఎస్టేట్ ను కలిపి మూడో ఎస్టేట్ ద్వారా ప్రపంచాన్ని నడుపుతున్నారని విమర్శించారు. 4వ ఎస్టేట్ పునాదులు కదులుతున్న సందర్భంలో ఐదవ స్థభం అయిన సమాజం నాలుగవ స్థంబం అయిన జర్నలిజాన్ని నిలబెట్టాలని అన్నారు. డబ్బుతో గెలిచే ఎన్నికలు ఉన్నప్పుడు ఏ ఎస్టేట్ ఉండదని, ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రియల్ ఎస్టేట్ చేస్తున్నాయన్నారు. రాజకీయ పార్టీలు ఎన్నికల్లో లక్షల కోట్ల రూపాయల విరాళాలు తీసుకోవడానికి వీలు లేదని, సుప్రీం కోర్టు విరాళాల సేకరణను తప్పుబట్టిందన్నారు. ఉద్యమం నుంచే పౌర సమాజం వచ్చిందని, పౌరసమాజం నుంచే హక్కుల సాధన జరుగుతోందన్నారు.

## అనేక మంది అభాగ్యులకు అండగా గజ్వేల్ ప్రెస్ క్లబ్ - విరహత్

గజ్వేల్ ప్రెస్ క్లబ్ అనేక మంది అభాగ్యులకు అండగా నిలిచిందని, 25 ఏళ్ల సుదీర్ఘ చరిత్రలో ఎందరో గొంతులేని ప్రజలకు గొంతుకగా నిలిచిందని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు ఖాజా విరాహత్ అలీ అన్నారు. ప్రజల కోసం పనిచేసే జర్నలిస్టులను ప్రజలు ఆదరిస్తారని, ఈ నిజం జగదేవపూర్ సదస్సుతో నిరూపితమైందన్నారు. గజ్వేల్ ప్రెస్ క్లబ్ విలువలతో కుడింది కాబట్టే 25యేండ్ల వేడుకలు విజయవంతంగా జరుగుతున్నాయన్నారు. జర్నలిజం వృత్తి పట్ల ప్రజలు ఏమనుకుంటున్నారో చర్చ పెట్టాలనే ఉద్దేశ్యంతోనే ఈ సభలు నిర్వహిస్తున్నామన్నారు. రైతుల ఆత్మహత్యల ఘోషను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి గజ్వేల్ ప్రెస్ క్లబ్ అవిశ్రాతంగా కృషి చేసిందన్నారు. అనేక అంశాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా గజ్వేల్ ప్రెస్ క్లబ్ నిలుస్తుందన్నారు. 37 ఏళ్ల క్రితం గ్రామీణ ప్రాంత విలేఖరిగా పనిచేసిన తాను టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడి స్థాయికి ఎదగడం వెనక గజ్వేల్ ప్రెస్ క్లబ్ అందించిన ఉద్యమ స్ఫూర్తియేనని విరాహత్ స్పష్టం చేశారు. మాజీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ పొత్తూరి వెంకటేశ్వర్ రావు చెప్పిన విధంగా గతంలో జర్నలిజమనే తులసి వనంలో అక్కడక్కడా గంజాయి మొక్కలు ఉంటే, ప్రస్తుతం గంజాయి వనంలో తులసి మొక్కలను వెతకాల్సి వస్తుందన్నారు. నిజాయితీగా పనిచేసే జర్నలిస్టులకు తమ సంఘం అండగా ఉంటుందని, దోపిడి కోసం మాత్రమే జర్నలిజం వృత్తిలోకి ప్రవేశిస్తున్న శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని విరాహత్ స్పదతం చేశారు. సోషల్ మీడియా వద్దనే హక్కుఎవరికీ లేదని, అది భావప్రకటన స్వేచ్ఛకు వేదిక అని ఆయన అన్నారు. ప్రధాన మీడియా తన భాధ్యతలను గుర్తెరిగి ప్రవర్తిస్తే సోషల్ మీడియాకు పెద్దగా పట్టింపు ఉండది కాదన్నారు. అయితే వికృత చేష్టలతో ఇతరుల మనోభావాలను దెబ్బతీసే హక్కు సోషల్ మీడీయాకు లేదన్నారు. మీడియా, సమాజం, మానవత్వం తెలియని వ్యక్తులు సమాజంలో అలజడి సృష్టిస్తున్నారని, నిజమైన జర్నలిస్టులను సమాజం కాపాడుకోవాలని ఆయన కోరారు. సమాజంలో జరుగుతున్న పెద దోరణులను గుర్తించి అణచివేయడానికే గజ్వేల్ ప్రెస్ క్లబ్ ఈ సదస్సులు నిర్వహిస్తోందని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు రంగాచారి, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ అన్నారు. సమాజం కోసం పనిచేసే జర్నలిస్టులను ప్రజలు గుర్తించి కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాంరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రఘువీరారెడ్డి, ఫాక్స్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాజీ ఎంపీపీ బాలేషం, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ సభ్యులు సురేందర్, మధుసూదన్ రెడ్డి, నాయిని యాదగిరి, దాసరి కృష్ణ, మునీర్, నర్సింహా, బాల్ నర్సయ్య, పరశురాం, పరమేశ్వర్, కిరణ్, శ్రీకాంత్, బాలకృష్ణారెడ్డి, చిన్ని కృష్ణ, నర్సింలు, ఎల్లం, నాగవెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెమోరాండం

**మిర్యాలగూడ జూన్ 6 అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను తెలంగాణ జాతిపితగా గుర్తించాలని చెప్పి శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శిరసనగండ్ల ఈశ్వరచారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి చేర్యాల వెంకటాచారి, జిల్లా స్వర్ణకార సంఘం ప్రధాన కార్యదర్శి ఇనుగుర్తి గోవర్ధన్ ఆచారి, మిర్యాలగూడ పట్టణ కార్పెంటర్ సంఘం అధ్యక్షులు కొండోజు మల్లికార్జునచారి, మండల విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి తాడోజు శ్రీనివాస చారి, కార్పెంటర్ యూనియన్ కార్యదర్శి నర్సింగోజు రామాచారి, కోశాధికారి హనుమాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు కన్నె కంటి శ్రీనివాసాచారి, నర్సింగ్రోజు పెద్దయ్యచారి, బై రోజు రవీంద్రచారి, దాసోజు కాంతాచారి పిచ్చయ్యచారి ఉపేంద్రచారి, శ్రీకాంత్ ఆచారి భీష్మాచారి పాల్గొన్నారు.






www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





# అన్ని ఆటలు ఆడేస్తాడు

రామ్‌చరణ్ 'పెద్ది' సినిమాను వచ్చే ఏడాది మార్చిలో విడుదల చేయనున్నట్టు మేకర్స్ ప్రకటించిన విషయం విదితమే. అయినా సరే.. సినిమా షూటింగ్‌ని మాత్రం యమ స్పీడ్‌గా కానిచ్చేస్తున్నారు చిత్ర దర్శకుడు బుచ్చిబాబు సానా. బుధవారం నుంచి కొత్త షెడ్యూల్ మొదలైంది. ఇది పూర్తిగా నైట్ షెడ్యూల్ కావడం విశేషం. ఈ సినిమాలో నైట్ ఎఫెక్ట్ సీన్స్ చాలా ఉన్నాయట. ఈ సీన్స్ అన్నింటినీ ఈ షెడ్యూల్‌లోనే కంప్లీట్ చేస్తారని సమాచారం. రామ్‌చరణ్ ఇప్పటికే ఈ షెడ్యూల్‌లో ఎంటరయ్యారు. త్వరలోనే జాన్వీ కపూర్ కూడా జాయిన్ అవుతారట. ఈ షెడ్యూల్‌లో ఓ భారీ యాక్షన్ ఎపిసోడ్ కూడా ఉంటుందని సమాచారం. ఇందులో రామ్‌చరణ్ ఆట కూలీగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఆ ఆటా ఈ ఆటా అని కాకుండా, అన్ని ఆటల్నీ ఇందులో రామ్‌చరణ్ ఆడేస్తారట. ఇది పీరియాడికల్ మూవీ కావడంతో అప్పటి వాతావరణం కళ్లకు కట్టేలా, ఉత్తరాంధ్ర సంస్కృతి ఉట్టిపడేలా భారీ ఖర్చుతో సెట్టింగులు నిర్మిస్తున్నారట. ఈ చిత్రాన్ని మైత్రీమూవీమేకర్స్, సుకుమార్ రైటింగ్స్ కలిసి నిర్మిస్తున్న విషయం తెలిసిందే.

# అమ్మ నిజంగా దేవకన్యనే..!

'జగదేకవీరుడు అతిలోక సుందరి' చిత్రం ఇటీవలే రీరిలీజ్ అయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తన తల్లి, దివంగత శ్రీదేవిని గుర్తుచేసుకుంటూ ఆమెకు నివాళిగా జాన్వీకపూర్ ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టింది. 'జగదేకవీరుడు అతిలోక సుందరి' పోస్టర్స్ ముద్రించిన డెనిమ్ జాకెట్‌ను ధరించి..ఆ ఫొటోలను ఇన్‌స్టాలో షేర్ చేసింది. 'కొద్దిరోజుల క్రితమే రీరిలీజ్ వెర్షన్‌ను చూశాను. అద్భుతంగా అనిపించింది. అమ్మను చూస్తుంటే నిజంగా దేవకన్యలా అనిపించింది. తన ముద్దుముద్దు మాటలు, చేష్టలు అబ్బురపరిచాయి. చిరంజీవిగారి కామెడీ హైలైట్. ఇంత గొప్ప చిత్రాన్ని అందించిన దర్శకులు రాఘవేంద్రరావుగారి విజన్‌కు హ్యాట్సాఫ్' అని రాసుకొచ్చింది. ఈ పోస్ట్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం జాన్వీకపూర్ తెలుగులో 'పెద్ది' చిత్రంలో నటిస్తున్నది.







# హారర్ ఫ్రాంచైజీలో హనుమాన్ హీరో?

కోలీవుడ్‌లో సంచలనాత్మక హారర్ థ్రిల్లర్ 'డిమాంటి కాలనీ'. దీని సీక్వెల్ కూడా గ్రాండ్ సక్సెస్ అందుకుంది. త్వరలో ఈ ఫ్రాంచైజీ నుంచి 'డిమాంటి కాలనీ 3' కూడా రానుంది. మొదటి రెండు పార్టులకు దర్శకుడైన అజయ్ జ్ఞానముత్తు.. ఈ మూడో పార్ట్‌కి కూడా దర్శకత్వం వహిస్తారు. ఇందులో తేజా సజ్జా కథానాయకుడిగా నటించనున్నట్టు కోలీవుడ్ సమాచారం. ఇటీవలే తేజా సజ్జాని దర్శకుడు అజయ్ జ్ఞానముత్తు కలిశారట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడనున్నదని తెలుస్తున్నది.



# అమీర్‌ఖాన్ సూపర్ హీరో చిత్రం

తమిళ అగ్ర దర్శకుడు లోకేష్ కనకరాజ్‌తో సినిమా చేయబోతున్నట్లు బాలీవుడ్ మిస్టర్ పర్‌ఫెక్షనిస్ట్ అమీర్‌ఖాన్ తెలిపారు. సూపర్‌హీరో కథాంశంతో ఈ సినిమా తెరకెక్కుతుందని, భారీ యాక్షన్ ఉంటుందని పేర్కొన్నారు. షారుఖ్‌ఖాన్‌తో అట్లీ తీసిన 'జవాన్' భారతీయ సినిమా బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టిన విషయం తెలిసిందే. దీంతో బాలీవుడ్ అగ్ర హీరోలు దక్షిణాది దర్శకులపై ప్రత్యేకంగా దృష్టిపెడుతున్నారు. లోకేష్ కనకరాజ్‌తో అమీర్‌ఖాన్ సినిమా చేయనున్నారని గతంలోనే వార్తలొచ్చాయి. తాజాగా అమీర్‌ఖాన్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు. తన తాజా చిత్రం 'సితారే జమీన్ పర్' ప్రమోషన్స్ సందర్భంగా ఆయన ఈ ప్రకటన చేశారు. వచ్చే ఏడాది జూన్‌లో లోకేష్ కనకరాజ్‌తో చేయబోయే సినిమా పట్టాలెక్కుతుందని, ప్రస్తుతానికి అంతకుమించిన వివరాలను పంచుకోలేనని అమీర్‌ఖాన్ అన్నారు. అమీర్–లోకేష్ కనకరాజ్ కాంబో ఖరారు కావడంతో మరో పాన్ ఇండియా యాక్షన్ మూవీ సిద్ధంకానుందని అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమిళంలో ఖైదీ, విక్రమ్, లియో వంటి సినిమాలతో తనదైన మార్క్‌ను క్రియేట్ చేసుకున్నారు లోకేష్ కనకరాజ్. ప్రస్తుతం ఆయన రజనీకాంత్‌తో 'కూలీ' చిత్రాన్ని చేస్తున్నారు.



# పెళ్లైన తగ్గేదే లే అంటున్న అక్కినేని కోడలు..

తెలుగు రాష్ట్రాల నుండి ఎంతో మంది ముద్దుగుమ్మలు ఇండస్ట్రీకి వస్తున్నారు. కాని అందులో కొందరు మాత్రమే తమ టాలెంట్‌తో నిలబడుతున్నారు. వారిలో తెనాలి అమ్మాయి శోభిత ధూళిపాళ్ల కూడా ఒకరు. ఆరంభంలోనే అందాలతో మాయ చేసిన ఈ చిన్నది.. దేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు అందిపుచ్చుకుంది. టీనేజ్‌లోనే మోడలింగ్ రంగంలోకి వెళ్లిన శోభిత 2013లో జరిగిన మిస్ ఇండియా అందాల పోటీల్లో పాల్గొని తృటిలో కిరీటాన్ని చేజార్చుకుంది. ఇక అదే ఏడాది మిస్ ఎర్త్ ఇండియా అందాల పోటీల్లోనూ కంటెస్టెంట్‌గా పాల్గొంది. దాంతో శోభితకు అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించింది.



# అలా అనడం కరెక్ట్ కాదు

తెలుగు సినిమా అదృష్టంపై ఆధారపడే పరిశ్రమ. ఇక్కడ హిట్టే ముఖ్యం. విజయాలే ఇక్కడ అవకాశాలు తెచ్చిపెడుతుంటాయి. అందుకే ఉన్నంతలో విభిన్న కథల్ని ఎంచుకుంటూ ముందుకెళ్తున్నది తెలుగమ్మాయి రీతూ వర్మ. పాత్రల్లో వైవిధ్యాన్ని చూపిస్తూ తానుంటే సినిమాకెళ్లే ఆడియన్స్‌ని సంపాదించుకుంది. ఈమె నటించిన 'దేవిక అండ డానీ' అనే వెబ్ సిరీస్ నేటి నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో రీతూ మాట్లాడుతూ 'సినిమా అనేది టీమ్ వర్క్. హిట్టూ, ఫ్లాపూ ఒకరి చేతిలో ఉండదు. హిట్ అయితే క్రెడిట్ ఒకరే కొట్టేయడం, ఫ్లాప్ అయితే ఏ ఒక్క వ్యక్తినో నిందించడం సబబు కాదు. చాలాసార్లు ఫ్లాప్ అయితే హీరోహీరోయిన్లపై నిందలేస్తుంటారు. ఇంకా మాట్లాడితే గోల్డెన్ లెగ్, ఐరన్ లెగ్ అంటూ బిరుదులిచ్చేస్తుంటారు. తొలినాళ్లలో నేను నటించిన సినిమా సరిగ్గా ఆడకపోతే బాధపడేదాన్ని. ఇప్పుడైతే పట్టించుకోవడం మానేశా. సినిమా ఫలితం దైవాధీనం.. అంతే. ప్రస్తుతమైతే నా ఫోకస్ అంతా నటనపైనే. విభిన్నమైన పాత్రలు చేయాలనే కోరిక ఉంది' అని చెప్పుకొచ్చింది రీతూవర్మ.

# మేక జయరాజు ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అక్షిత న్యూస్, వేములపల్లి:**

వేములపల్లి మండలం అమనగల్లు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మేక జయరాజు ఇటీవల హార్ట్ స్ట్రోక్ రావడం తో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చేరి చికిత్స పొందుతున్నాడు.సమాచారం తెలుసుకున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు టీవిటీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆమనగల్లు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు తో కలిసి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో జయరాజు ను పరామర్శించి అతని ఆరోగ్యపరిస్థితి ని తెలుసుకొని వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్లరఘూన్సీ ప్రవీణ్, ఉపసర్పంచ్ కోల సైదులు, మాజీ వార్డు సభ్యులు పెరుమాళ్ళ రమేష్,ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు కోల సైదులు పాల్గొన్నారు.

# గువ్వల బాలరాజు ను కలిసిన రవి యాదవ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

బిఆరెస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల రాజు ను శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పార్టీ కి తమకు అండగా నిలవాలని కోరారు. భవిష్యత్ఈ లో బి ఆర్ ఎస్ మాత్రమే తెలంగాణ రాష్ట్రం కి శ్రీ రామ రక్ష అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీకాంత్ యాదవ్, సాయినందన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చేతుల మీదుగా లెమన్ రిడ్జ్ హోటల్స్ చింతల్ బ్రాంచ్ ప్రారంభం



**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం చింతల్ లో నూతనంగా ఏర్పాటుచేసిన లెమన్ రిడ్జి హోటల్, మరియు బాంక్వెట్ హాల్ ను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి , కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ , లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. మూడు సంవత్సరాల క్రితం కూకట్‌పల్లిలో తొలి బ్రాంచ్‌ను ప్రారంభించిన సంస్థ, తర్వాత కేపీహెచ్‌బీలో రెండో బ్రాంచ్, తాజాగా చింతల్‌లో మూడో బ్రాంచ్‌తో విస్తరణను కొనసాగిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా హోటల్ యాజమాన్యం మాట్లాడుతూమధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించడమే మా ముఖ్య ఉద్దేశం. లెమన్ రిడ్జ్ హోటల్స్ చింతల్ బ్రాంచ్‌లో 30 గదులు, ఒక బాంక్వెట్ హాల్ (70 మందికి విందు నిర్వహించుకునే సామర్థ్యం ఉన్నది), రెస్టారెంట్ వంటి అన్ని ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి" అని వివరించారు. గత విజయాలను ప్రేరణగా తీసుకుని, రానున్న రోజుల్లో హైటెక్ సిటీ సహా మరికొన్ని ప్రాంతాల్లో కొత్త శాఖలు ప్రారంభించాలన్నదే తమ లక్ష్యమని వ్యవస్థాపకులు వెంకట నారాయణ, శ్రీనివాసరెడ్డి, విజయ్ తెలిపారు.

# బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

బక్రీద్ పండుగ సందర్భంగా మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు జగదీశ్ రెడ్డి జిల్లాలోని ముస్లిం సోదరి, సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరు సోదర భావంతో తమ పండగలు సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో కలిసి శాంతియుతంగా జరుపుకోవాలని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జగదీష్ రెడ్డి తెలిపారు.



# ఇక పట్టణాల్లోనూ ఇందిరమ్మ ఇళ్ళు

## జీవనోపాధికి ఇబ్బంది లేకుండా పేదలు ఉన్న చోటే జి3 పద్ధతిలో ఇండ్ల నిర్మాణం

## గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేల ఇండ్లు

## రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పేదవాడి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ గ్రామీణ ప్రాంతాలలో ఒక కొలిక్కి తీసుకువచ్చిన నేపథ్యంలో పట్టణ ప్రాంతాలలో కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై దృష్టి సారించామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణాల్లోని మురికి వాడల్లో జీవనం కొనసాగిస్తున్న పేదలు అక్కడే ఉండడానికి ఇష్టపడుతున్నారని ముఖ్యంగా హైదరాబాద్ కు దూరంగా ఇండ్లు నిర్మించి ఇస్తే తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంతో ఇండ్లు తీసుకోవడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. హైదరాబాద్ కు దూరంగా గతంలో 42 వేల ఇండ్లను నిర్మించగా సుమారు 19 వేల మంది మాత్రమే అక్కడికి వెళ్లారు. ఇటీవల క్షేత్రస్థాయిలో



మరోసారి పరిశీలన జరుపగా కేవలం 13 వేల మంది మాత్రమే ఆ నివాసాలలో ఉంటున్నట్లు తేలిందన్నారు. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని పట్టణ ప్రాంతాలలో ప్రధానంగా హైదరాబాద్ నగరంలోని మురికి వాడల్లో పేదలు ఉన్నచోటే జి౦3 పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా తొలివిడతలో హైదరాబాద్‌లో 16 మురికివాడలను గుర్తించామని. అలాగే వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ కరీంనగర్ తదితర పట్టణాలలో కూడా ఇదే విధానాన్ని అమలు చేసేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. ఏండ్ల తరబడి నిలువ నీడలేక, తలదాచుకోవడానికి గూడు లేని చెంచులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచన మేరకు భద్రాచలం, ఉట్నూరు, ఏటూరునాగారం, మున్ననూరు నాలుగు ఐటిడిఎ పరిధిలోగల చెంచు, కొలం, తోటి, కొండరెడ్లకు 13,266 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని అలాగే రాష్ట్రంలోని 16 ఎస్టీ నియోజకవర్గాలకు ఇప్పటికే 8,750 ఇండ్లు మంజూరు చేశామని దీనితో కలిపి గిరిజనులకు ఇంతవరకు 22,016 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఇండ్లకు తక్షణమే లబ్దిదారులను గుర్తించి ఇండ్ల నిర్మాణ ప్రక్రియను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, నిర్మాణంలో మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఇండ్ల నిర్మాణం జరిగేలా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా పేదవాళ్ల ఇంటికోసం ఐదు లక్షల రూపాయిలు ఖర్చు చేయడం లేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని , దీనికి అనుగుణంగా అధికార యంత్రాంగం పనిచేయాలని అన్నారు.






Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## ఆయిల్ ఫామ్ సాగుతో స్థిరాదాయం పొందాలి...!



వార్త 8లో



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
తెలంగాణ దిక్సూచి
శనివారం, 7 జూన్ 2025 పేజీలు : 8

# ప్రతి విద్యార్థికి ఉన్నత విద్య లక్ష్యం

## నాగార్జున పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల

ప్రతి విద్యార్థికి ఉన్నత విద్య లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కాసిం అన్నారు. శుక్రవారం రామన్నపేట మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో డాక్టర్ నకిరేకంటి నాగరాజు నూతనంగా నెలకొల్పిన నాగర్జున యుపిఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఎమ్మెల్యే వీరేశం, ప్రొఫెసర్ కాసిం ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.



వార్త 2లో



## బడి బాటలో భాగంగా గ్రామ సభ

వార్త 8లో



## అభివృద్ధి పనులను వేగవంతం చెయ్యాలి

వార్త 8లో

## నిజాయితీగా సేవాలందించాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

నిజాయితీ ప్రజలకు సేవాలందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరి ధిలోని రాయపర్తి పోలీస్ స్టేషన్ నూతన ఎస్. ఐగా నేడు భాధ్యతలు చేపట్టిన యం. రాజేందర్ శుక్రవారం పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం అందించే విధంగా విధులు నిర్వహించాలని సీపీ తెలిపారు.



# అమ్మ మాట అంగన్వాడి బడిబాట ర్యాలీలు

**అక్షిత న్యూస్, వేములపల్లి:**

ఐసీడీఎస్ దామరచర్ల ప్రాజెక్టు వేములపల్లి మండల సెక్టార్ పరిధిలో శుక్రవారం మండలం లోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా అంగన్వాడీల ఆధ్వర్యంలో ర్యాలీ తీయడం జరిగింది. బుగ్గబాయిగూడెం అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిం చిన అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించిన అనంతరం గ్రామపంచాయతీ లో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ...మిగతా 2లో





## బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ,, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

వార్త 8లో

# అక్రమ ఇసుక రవాణా నకిలీ విత్తనాలు బాల్య వివాహాల అవగాహన కార్యక్రమం

## దేవరకొండ ఏ ఎస్పీ మౌనిక

**డిండి / అక్షిత ప్రతినిధి :**

అక్రమ ఇసుక రవాణా నకిలీ విత్తనాలు బాల్య వివాహాలు చేయడం చట్ట రిత్య నేరేమని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు డిండి మండలం దాసరి నెమలిపూర్ గ్రామంలో అక్రమ ఇసుక రవాణా బాల్య వివాహాలు నకిలీ విత్తనాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇసుకను అనుమతి లేకుండా ట్రాక్టర్ల ద్వారా ఎడ్లబండ్ల ద్వారా తరలించడం నేరమని ఆమె అన్నారు అనుమతి లేకుండా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని ఆమె అన్నారు. నకిలీ విత్తనాల విషయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మితే పోలీసు వారికి తెలుపాలని ఆమె అన్నారు. గుర్తింపు పొందిన కంపెనీ విత్తనాలని కొనాలని అలాగే లైసెన్స్ కలిగిన షాపుల దగ్గర్నే రైతులు విత్తనాలు కొనాలని ఆమె అన్నారు బాల్య వివాహాలు చేయరాదని అలా ఎవరైనా చేస్తే పోలీసులకు తెలుపాలని ఆమె అన్నారు ఆమె వెంట సీఐ సురేష్, ఎస్ ఐ రాజు, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.





# అమ్మ మాట అంగన్వాడి బడిబాట ర్యాలీలు



(మొదటి పేజీ తరువాయి)

సూపర్వైజర్ పరిమి రజిని పాల్గొని మాట్లాడుతూ ప్రతి తల్లి దండ్రులు తమ మూడు సంవత్సరాల నుంచి ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని, ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలని ప్రైమరీ స్కూల్లో చేర్పించాలని తెలియజేశారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నపిల్లలకు ఆటపాటల ద్వారావారికీ అర్థమయ్యేలా విద్య నేర్పి ఎల్ కే జీ, యూకేజీ పాఠాలు చెబుతారని తల్లులకు అవగాహన కల్పించారు. అంతేకాకుండ పిల్లలకు మంచి పోషక ఆహారము అందించి ప్రతిరోజు గుడ్డు, భోజనము, తినుబండారాలుఅందజేయడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి సబిత, ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద,ఉపాధ్యాయురాలు రజిత, అంగన్వాడీ టీచర్ రోజా ,ఆశా వర్కర్ లక్ష్మి ,సంఘబంధం అధ్యక్షురాలు చంద్రకళతో పాటు అంగన్వాడీ తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి ఉన్నత విద్య లక్ష్యం

## నాగార్జున పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ప్రతి విద్యార్థికి ఉన్నత విద్య లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కాసిం అన్నారు. శుక్రవారం రామన్నపేట మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో డాక్టర్ నకిరేకంటి నాగరాజు నూతనంగా నెలకొల్పిన నాగర్జున యుపిఎస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఎమ్మెల్యే వీరేశం, ప్రొఫెసర్ కాసిం ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య రంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒకనాడు మేము ప్రైవేటు పాఠశాలల్లో వ్యతిరేకంగా ఉద్యమించామని వారు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలు అంటే కార్పొరేట్ పాఠశాలను వ్యతిరేకించమని, ఇప్పుడు నెలకొల్పుతున్న పాఠశాలలో నిరుద్యోగ విద్యాధికులు ఏర్పాటు చేసే పాఠశాలల వల్ల వారు ఉపాధి పొందుతూ పదిమందికి ఉపాధి కల్పిస్తున్నారని వారు అన్నారు. మంచి నాణ్యతతో కూడిన విద్యను అందించాలని, తద్వారా విద్య రంగంలో నెల తొక్కుకుంటారని వారు సూచించారు. విలువలతో కూడిన నాణ్యమైన విద్యా అందించడం ద్వారా సమాజంలో కూడా విలువలు పెరుగుతాయి అన్నారు. విద్యా అనే జ్ఞానం మాతృభాష ద్వారానే సంతృప్తిగా అమ్ముతుందని వారు తెలిపారు. ఐదవ తరగతి వరకు మాతృభాష నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయులకు మంచి వేతనం ఇవ్వాలని వారు సూచించారు. అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలుపుతూ పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, సోషల్ సైన్సెస్, ఈఎంఆర్సి డైరెక్టర్ రఘుపతి, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ అఫ్ బయో మెడికల్ ఇంజనీరింగ్ ప్రొపెసర్ డాక్టర్ మేడి శ్రీనివాస్ పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, జినుకల ప్రభాకర్, జేల్ల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ సమీరొద్దీన్, గుత్తా నరసింహారెడ్డి, బొడ్డు సురేందర్ రావు, గోదాసు శ్రీమన్నారాయణ, బండారు వీరబాబు, మంద సురేష్, పార్టీ హైదరాబాద్ జిల్లా జాయింట్ సెక్రటరీ స్టాలిన్, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, యాదాసు యాదయ్య, గురుకు శివ, తదితరులు పాల్గొన్నారు.







# బోరంపేట్ విలేజ్ లో మన ఊరు. మన బడి..

**బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు.**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ పురపాలక పరిధి భౌరంపేట్ లో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భౌరంపేట్ తాజా మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు, విద్యార్థుల చదువు కొరకు తనవంతుగా అన్ని సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేసారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పుస్తకాలను, ఉచిత యూనిఫామ్స్ పంపిణీ చేస్తుందన్నారు. మరియు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కూడా ఉచితంగా అందిస్తుందన్నారు. అలాగే ప్రభుత్వం అందచేసే అన్ని రకాల వసతులను ప్రతీ ఒక్కరికీ తెలియచెప్పడమే ఈ బడిబాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి మరియు పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






# ఇందిరమ్మ ఇండ్లలో ధరకాస్తు పెట్టుకున్న వికలాంగులకు మొదట ప్రాధాన్యత కల్పించాలి

## - జిల్లా ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్




**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్లలో ధరకాస్తు పెట్టుకున్న వికలాంగులకు మొదట ప్రాధాన్యత కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పేద ప్రజలకు ఇస్తామని చెప్పడం జరిగింది అందులో భాగంగా వికలాంగులకు ఐదు శాతం ఇవ్వాలని ఉన్నది కానీ ఈరోజు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో వికలాంగులు ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తు పెట్టుకొని ఆ దరఖాస్తు పరిశీలన అయిన తర్వాత పేరు వచ్చిందని చెప్పి ఆ తర్వాత ఆ ఇండ్ల లో పేరు లిస్టులో నుండి తొలగించడం జరిగింది, ఇది దుర్మార్గం అన్యాయం పేదలంటే వికలాంగులు కారా వికలాంగులు పేదలగా కనపడతలేరా వికలాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి అని మంతులు చెపుతుంటే, అధికారులు మాత్రం ఎంతమాత్రం పట్టించుకోవడం లేదు. వికలాంగులు ఇల్లు లేక కట్టుకుంటామని అప్లికేషన్ పెడితే పేరు తొలగించడం ఎంత దుర్మార్గము ఇది ఎన్ పి ఆర్ డి వికలాంగుల సంఘం సహించబోదు ఎందుకంటే మా వాటా మాకు ఇవ్వండి మేము గొంతెమ్మ కోరికలు కోరటలేము అరులైన వికలాంగులకు ఇల్లులు కట్టియాలి, స్థలం లేనివారికి ఇండ్ల స్థలం ఇచ్చి ఇల్లు కట్టి ఇయ్యాలీ ఇప్పటికీ స్థలం ఉండి గుడిసెలు వేసుకొని వర్షం వచ్చినా గాలి దుమారం వచ్చిన ఇబ్బంది పడుతున్నరూ ఈ ప్రభుత్వం వచ్చింది ఆదుకుంటది ఇల్లు ఇస్తామని చెప్తే మాకు అదృష్టం వచ్చింది మాకు ఇల్లు కట్టిస్తుంది అనుకున్నాం కానీ ఇండ్లుకు పెట్టుకున్న అప్లికేషన్లు తొలగిస్తుంటే ఈ అధికారులు ప్రభుత్వం ఏమనాలో అర్థం కాకుండా పోతుంది ఇప్పటికి ప్రభుత్వం కనులు తెరిచి ఆమె ఇచ్చిన వెంటనే ఇవ్వాలి పేద వాళ్ళందరికీ ఇల్లు ఇస్తాం సన్న బియ్యం ఉపాధి కోసం లోన్లు ఇస్తాం మీ పిల్లలకు విద్య వైద్యం అందిస్తాం చెప్తుంది కానీ చెప్పిన మాటల్లో పేదవాలుగా వికలాంగులు కనిపిస్తలేరా వీళ్లకు సన్న బియ్యం ఇవ్వొద్దా వికలాంగులు సన్న బియ్యం తినొద్ద అంతోదయ రేషన్ కార్డులు 35 కిలలు బియ్యం వికలాంగులకు ఉపాధి అవకాశాల్లో లోన్లు అవకాశం కల్పించలీ వికలాంగుల పిల్లలు చదువుకుందాం అంటే స్కూల్ లేక ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ పోవాలంటే ఇబ్బంది పడుకుంటూ వాళ్లకు విద్య వైద్యం అందించొద్దా వాళ్ళ పేదలు కాదా ఇదేనా మీ ప్రభుత్వం చేసేది ఇదేన పాలకుల పరిపాలన ఎన్ పి ఆర్ డి వికలాంగుల సంఘం సహించబోదు, అందుకే ఇప్పటికైనా ప్రభుత్వాలు పాలకులు కన్నులు తెరిచి మొదటి ప్రాధాన్యత కల్పించి వెంటనే వికలాంగుల అప్లికేషన్ పెట్టిన వారికి వెంటనే ఇండ్లు మంజూరు చేయాలని. మీరు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అమలు చేయక పోతే రాకపోతే ఎమ్మెల్యే లు ఎంపీలను ఎక్కడె కెక్కడ వాళ్ళని అడ్డు కుంటము. ఎమ్మెల్యే ఎంపీ ఇండ్లను ముట్టడిస్తామ. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న కలెక్టర్ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్లు దరఖాస్తు పెట్టుకున్న వారి పేర్లు బొంత ఎల్లయ్య గ్రామం మాసనపల్లి మండలం గుండాల జోగు హేమలత కొరటికల్ మండలం ఆత్మకూరు గౌటి మల్లేష్ గ్రామం గోకారం వలిగొండ మండలం అంశమ్మ గ్రామం చిమిర్యాల నారాయణపురం మండలం వీలే కాదు జిల్లాలో అన్ని మండలాల్లో దరఖాస్ పెట్టుకొని పేర్లు తొలగించిన వాళ్ళు చాలామంది ఉన్నారు అందుకోసం అందరూ కూడా ఇండ్లు రావాలని తక్షణమే అమలు చేస్తారని డిమాండ్ చేస్తున్నాము.

# జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో జన్మదిన వేడుకలు





**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తి ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి. జగదీశ్వర్ గౌడ్ కార్యాలయంలో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దోర్నాల రవికుమార్ గౌడ్ అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శాలువా తో సత్కరించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నెపల్లి సాంబశివరావు, కడుకుంట్ల రాంబాబు, సురేష్ యాదవ్, నవీన్ నేత, నరేందర్ యాదవ్, కొండా అశోక్, సరస్వతి, నర్సింలు నాయి, శ్రీకాంత్ రాయికోటి, సిద్దాపూర్ రాజు రెడ్డి, బాయికాడి శ్రీకాంత్, లోకేష్, రాకేష్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలో బస్టాండ్ లేక ప్రయాణికుల అవస్థలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో బస్టాండ్ బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వేసవిలో వర్షాకాలంలో మండుటెండలలో వర్షాకాలంలో వర్షంలో బస్సులు కోసం ప్రయాణికులు నడి రోడ్డుపై నిలబడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఎండలో వానలో బస్సుల కోసం నిలబడటానికి నిలువ నీడల్లేదు. పాలకుల ఎందరు మారిన నేలకొండపల్లి మండల ప్రయాణికుల చిరకాల సమస్య బస్సు షెల్టర్ సమస్య పరిష్కారం కావడం లేదు. ఇప్పటికైనా పాలకులు ప్రభుత్వ అధికారుల స్పందించి నేలకొండపల్లి సెంటర్లో బస్సు షెల్టర్ గతంలో నిర్మించి వదిలేసి ఉన్న బస్టాండ్ ని ఆధునికరించి ప్రజలకు అందుబాటులో తేవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



# ఎమ్మెల్యే చేతుల మీదుగా హెటల్ తులిప్స్ గ్రాండ్ ప్రారంభం..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం ప్రధాన రహదారిలోని మల్లారెడ్డి హాస్పిటల్ ప్రక్కన నూతనంగా ఏర్పాటుచేసిన "హెటల్ ఫిలిప్స్ గ్రాండ్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై "హెటల్ తులిప్స్ గ్రాండ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సేవారంగంలో వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న వ్యాపారాలలో హెటల్ రంగం ఒకటని, ఇప్పటికే అనేక శాఖలను ఏర్పాటుచేసి ప్రజలలో మంచి పేరును సంపాదించిన హెటల్ తులిప్స్ గ్రాండ్ సూరారం శాఖ మరింత దినదినాభివృద్ధి చెందాలన్నారు. రెస్టారెంట్ తో పాటు, బ్యాంకెట్ హాల్ లను ఏర్పాటు చేయడం ద్వారా శుభకార్యాలు నిర్వహించుకునే వారికి హెటల్ తులిప్స్ గ్రాండ్ అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, విజయ్ శేఖర్ గౌడ్ హేమలత సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, రాజ్ కుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు...



# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**అక్షిత న్యూస్, వేములపల్లి:**

వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన పజ్జురి రవి,శీలం గోపి, పురాణపు పిచ్చమ్మ లు ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. అనంతరం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి పజ్జురి రవికి 33,000,శీలం గోపి 28,500,పురాణపు పిచ్చమ్మ 21,000 వేలు మంజూరు చేయించడం జరిగింది. శుక్రవారం రావులపెంట మాజీ ఎంపిటిసి నంద్యాల శ్రీరామ్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సుందనబోయిన చంద్రయ్య, చేతుల మీదుగా చెక్కులను లబ్ధిదారులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు జిన్న శ్రీనివాస్



రెడ్డి, శీలం జగన్,జిన్న శివారెడ్డి, శేఖర్ రెడ్డి, కత్తుల సైదులు, అశోక్,బాసీద్, లింగస్వామి, వీరయ్య, కోటేష్,తదితరులు పాల్గొన్నారు.

# మనస్తాపంతో వృద్ధుడు ఆత్మహత్య



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

రాయపోల్ ఎస్సై రఘుపతి వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మన్నె గోపయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇటీవల మచ్చూరితనం పోయినందున మానస్థాపానికి గురై ఈనెల 4 వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోవడంతో అతని కుటుంబ సభ్యులు చుట్టూ పక్కల వెతకగా ఎక్కడ కనపడలేదు. శుక్రవారం గ్రామ స్థానికులు ఉరి చెరువు వద్ద ఉరి వేసుకొని ఉండటంతో ఇట్టి సమాచారం వారి కుటుంబ సభ్యులకి అందంచగా అతని కుమారుడు మన్నె సత్తయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# సంక్షేమం అభివృద్ధి ప్రజా పాలనకు నిదర్శనం సామాజిక భవనాలకు శంకుస్థాపన

## మేయర్,మాజి ఎమ్మెల్సీ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ పరిధి పేటలో ఉన్న పెరక సంఘం సామాజిక భవనం కు 30 లక్షల రూపాయలు, తుమ్మలగుంట లో నిర్మించ తలపెట్టిన భవనానికి 40 లక్షల రూపాయలు కేటాయిస్తూ స్థానిక డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత స్థానిక ప్రజల విజ్ఞాపన మేరకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ల సహకారంతో రెండు ప్రాంతాల్లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజల



అదృష్టం మేరకు పాలన అందించడం కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర మంత్రి కొండ సురేఖ సహకారంతో పనులన్నీ త్వరలో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వనపర్తి శ్రీనివాస్ తిప్పని ఆగయ్య స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎడిటర్ రెహమాన్ పై కేసు నమోదు కక్ష సాధింపు చర్య

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

జనం సాక్షి పత్రిక ఎడిటర్ ముజీబుర్ రెహమాన్ పై పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేయడం ముమ్మాటికి కక్ష సాధింపు చర్య అని జర్నలిస్టులు ఇంద్రసేనారెడ్డి షేక్ సుభాన్ అన్నారు. ఎడిటర్ రెహమాన్ పై కేసు నమోదు చేయడాన్ని ఖండిస్తూ ఖమ్మంలో నిరసన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద ధన్వాడ లో ఇథనాలు ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా జరిగిన నిరసన కార్యక్రమంలో ప్రత్యక్షంగా రెహమాన్ ఘటనాస్థలిలో లేకపోయినా ఫ్యాక్టరీ యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం రాజోలి పోలీసులు కేసు నమోదు చేయడం అప్రజాస్వామికం అన్నారు. ఇది పత్రిక స్వేచ్ఛపై దాడి చేయడమే అని మండిపడ్డారు. ప్రజల నిరసన, వ్యతిరేకతను జనంసాక్షి దినపత్రిక కళ్లకు కట్టినట్లు ప్రచురించండాన్ని ఫ్యాక్టరీ



యాజమాన్యం తట్టుకోలేకపోతుందని విమర్శించారు. ఇలా అక్రమ కేసులు బనయించడం వల్ల ప్రజా వ్యతిరేకతను ఆపలేరని హితవు పలికారు. పోలీసుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎడిటర్ రెహమాన్ కు పాత్రికేయ లోకం మద్దతుగా నిలుస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తీగల మేఘనాధరావు రిపోర్టర్లు కామళ్ల వెంకట్ దుంపటి సందీప్ మోదుగు వేణు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు పరిశీలించిన ఎమ్మెల్యే కలెక్టర్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద. రెవెన్యూ సదస్సుల్లో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు కలెక్టర్, ఎమ్మెల్యే లు అధికారులకు పలు సూచనలు చేశారు. పర్వతగిరి మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం పర్వతగిరి మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వర్ధన్నపేట శాసనసభ్యులు కెఆర్ నాగరాజు తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద 249 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.





# రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభం కాకముందే విధ్వంసం అయిపోయింది

## -బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

రాజీవ్ యువ వికాసానికి 16 లక్షల 22 వేల అప్లికేషన్ లు వచ్చాయని అది వికాసం చెందక ముందే విధ్వంసం అయిందని బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఖమ్మం తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూఊరిచ్చి ఊరిచ్చీ ఒక్క పీఆర్సీ ఇస్తానంటున్నారు. 2వది ఆరు నెలల తర్వాత అంటున్నారు. అది హక్కుగా వచ్చేదే కదా? మీ గొప్పదనం ఏంటి? అని ప్రశ్నించారు.6 గంటల పాటు జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆరు గ్యారెంటీలు కాదు కదా అర గ్యారెంటీ పైన కూడా చర్చ జరగలేదన్నారు.రాష్ట్రంలో ఒక ప్రభుత్వం ఉందని ప్రజలను నమ్మించడం కోసం క్యాబినెట్ సమావేశం పెట్టినట్టుంది.ఇదే జిల్లాకు చెందిన మంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ప్రవేశ పెట్టారు. కాబట్టి, దాని పై క్యాబినెట్ లో ఎందుకు చర్చించలేదో చెప్పాలన్నారు.ప్రజల సమస్యలు చర్చించడానికి కాదు. ప్రజా వ్యతిరేకత కప్పి పుచ్చుడం కోసం ఈ క్యాబినెట్ మీటింగ్ పెట్టారు.ఈ క్యాబినెట్ మీటింగ్ లో తీసుకున్న నిర్ణయాలు చూస్తే ప్రజల సమస్యలు దూరం చెయ్యడానికి పాలన పై చిత్తశుద్ధి తో పెట్టినట్టు లేదు. యువత ఎంతో ఆశగా ఎదురుచూసిన ఉద్యోగ నోటిఫికేషన్ ల పై ఊసే లేదు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యోగాల పై మాట్లాడుతారు అనుకున్నాం. ఆఖరికి క్యాబినెట్ సమావేశంలో కూడా ఉద్యోగాల ఊసే లేదన్నారు.పైగా ఎక్కడ మీటింగ్ పెట్టినా ఎక్కడ ఉద్యోగాల అంశం వచ్చినా 60 వేల ఉద్యోగాలు నేనే ఇచ్చామని బుకాయిస్తున్నారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లకు అపాయింట్మెంట్ లీటర్లు ఇచ్చి నేనే ఇచ్చానని పోజులు కొడుతున్నారు.ఇది చూస్తుంటే రేవంత్ రెడ్డి వ్యవహారం మంది పెళ్ళిళ్ళలకు మంగళహారతి పెట్టినట్టు ఉంది.స్వయంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంత అబద్ధాల కొరుగా పట్టపగలే అబద్ధాల నిజం చెయ్యడానికి సిగ్గు లేకుండా ప్రయత్నం చేస్తుంటే ఇంకెవరు నమ్ముతారు అందుకే నిస్సిగ్గగా నన్నెవరూ నమ్మడం లేదు. దొంగను చూసినట్టు చూస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. నీలాంటి వాణ్ణి అలాగే చూస్తారని అన్నారు.స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లకు బడ్జెట్ లేదు. పాఠశాలల మూసివేస్తున్నారు యూనివర్సిటీ భూములు అమ్మేస్తారని ఆరోపించారు మొత్తం తెలంగాణ అస్తిత్వం తోని సంబంధం లేని వ్యక్తుల ఆనవాళ్ళు తెలంగాణ లో పెట్టడానికి కంకణం కట్టుకున్నారు అన్నమాట.మొన్న సెక్రటేరియట్ ముందు రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు, ఈ రోజు ఈ నిర్ణయం. కేవలం వాళ్ళ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకోవడం కోసమే ఈ నిర్ణయం. కానీ, తెలంగాణ యోధుల పేరు ఏదైనా పెట్టాలి. మొత్తానికి రాష్ట్రంలో ప్రజలను పట్టి పీడిస్తున్న సమస్యలను కాక ప్రభుత్వాన్ని పట్టి పీడిస్తున్న కొన్ని సెలెక్టెడ్ సమస్యలను మాత్రం పరిశీలన చేసిల్లు.ఆ మంత్రివర్గమే పుచ్చు పట్టిన పందిరి గుంజతోని పందిరేసినట్టు ఉంది. వాళ్ళ నుండి ఇంతకంటే ఎక్కువ ఆశించడం కూడా వృథానే అవుతుందన్నారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ లీగల్ సెల్ నాయకులు బిచ్చాల తిరుమలరావు గుండ్లపల్లి శేషగిరిరావు సీనియర్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి మహమ్మద్ రసూల్ నాయకులు బంక మల్లయ్య కోటి అనంత రాములు ఉద్యమకారులు కోడిరెక్క ఉమాశంకర్ నెమలికొండ వంశీ దరిపెల్లి వీరబాబు యూత్ నాయకులు బలుసు మురళీకృష్ణ పాల్గొన్నారు.




# నిరుపేదలకు సీఎం సహాయ సహాయనిది ఒక వరం



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

రాయపోలు మండల కేంద్రానికి చెందిన ఇప్ప యాదయ్య ఇటీవల అనారోగ్య కారణంగా హాస్పిటల్ అయినటువంటి బిల్లులను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి సీఎం సహాయ నిధి నుండి బాధిత కుటుంబానికి 42000 రూపాయలు చెక్కును ఇప్పించడం జరిగింది. ఇట్టి చెక్కును బాధిత కుటుంబానికి శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు అనుమాండ్ల రాజిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం పేద ప్రజల కష్టాలు పాలుపంచుకుంటున్న దుబ్బాక ఎమ్మెల్యే శ్ కొత్త ప్రభాకర్ రెడ్డి నిరంతరం దుబ్బాక అభివృద్ధి కోసం దుబ్బాక ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడడం జరుగుతుందని వారు అన్నారు. దుబ్బాక అభివృద్ధి కోసం నిత్యం శ్రమిస్తున్న ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# ఖమ్మం జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

## -ఎంపిజె జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిమ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం లోని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసిమ్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఖాసిమ్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ అనేది త్యాగానికి ప్రతీకని ఖుర్బానీ అంటే జంతుబలి కాదు మానవుడు దైవ మార్గంలో తన సర్వస్వాన్ని త్యజిస్తానని చేసే ప్రకటన మాత్రమేనని అన్నారు. దైవాన్ని విశ్వసించడం మానవులంతా ఒకటే అని నమ్మడం బిడ్డల బాధ్యతలు పొరుగు వారి హక్కులు పేదల హక్కులు నెరవేర్చడం చెడును నిరోధించడం మంచిని పెంచడం కష్టాలలో సహనం వహిస్తూ త్యాగ నిరతిని చూపించాలి అన్న సందేశమే ఖుర్బానీలో దాగి ఉందన్నారు. వీటి గురించి దివ్య ఖురాన్ స్పష్టంగా తెలుపుతుందని అన్నారు. దైవం పై విశ్వాసం ఉంచి పది మందికి మంచి చేసే త్యాగనిరతిని పెంపొందించుకోవాలన్నారు. జిల్లా ప్రజలంతా శాంతి సహనాలతో కలసి మెలసి పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిజె జిల్లా నగర నాయకులు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మేయర్, మాజి ఎమ్మెల్సీ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

22వ డివిజన్లో పోచమ్మ మైదాన్ లో డివిజన్ స్థానిక కార్పొరేటర్ బసవరాజ్ కుమార్ స్వామి తనదివిజన్ లోని కాలనీ వాసుల అభ్యర్థన మేరకు వారి సమస్యను కొన్ని సంవత్సరాల నుండి ఫంక్షన్స్ కార్యక్రమాలు చేసుకోవాలనుకుంటే మధ్యతరగతి ప్రజలు బాధపడుతున్నారని. గుర్తించి దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి కమ్యూనిటీ హాల్ కు 50 లక్షల నిధులతో చేయిస్తామని తెలిపారు. శుక్రవారం స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి వరంగల్ నగరపాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ మున్సిపల్ నుండి తన వంతు కూడా నిధుల ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ మాట్లాడుతూ సంతోషకరమైన ఈ కార్యక్రమాన్ని అన్ని కులాలకు సంబంధించిన నిర్మాణం చేస్తున్నామని మంత్రి కొండా సురేఖ సారథ్యంలో కలిసికట్టుగా అభివృద్ధి కార్యక్రమాలు చేసేందుకు అందరి సహకారం తో ముందుకు సాగుతున్నామని అన్నారు.కార్యక్రమం లో వివిధ డివిజన్ ల కార్పొరేటర్లు సురేష్ కుమార్ జోషి,మాజి కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో క్రీడాకారులకు భోజన ఏర్పాట్లు

## యువత చదువుతోపాటు క్రీడలో రాణించాలి. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్



**నడిగూడెం,అక్షిత న్యూస్:**

చదువుతోపాటు యువత క్రీడల్లో రాణించాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ అన్నారునడిగూడెం మండల కేంద్రంలో స్థానిక బాలుర పాఠశాలలో 40 రోజుల నుండి వేసవి కాల క్రీడా శిక్షణ శిబిరం క్రమం ముగిశాయి,ఈ సందర్భంగా క్రీడాకారులకు ఉత్తమ్ పద్మావతి యువసేన తరపున మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాట్లు చేశారు అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ మానసికంగా శారీరకంగా ఎదుగుదలకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని క్రీడల్లో కూడా ఉద్యోగ అవకాశాలు ఉపాధి అవకాశాలు లభిస్తాయి అన్నారు ఓటమి ఎన్నో పాఠాలు నేర్పిస్తుందని చిన్నతనం నుండి గెలుపోవటములను స్వీకరించి జీవితంలో సవాలను స్వీకరించి క్రమశిక్షణతో మంచి స్థాయిలోకి రావాలన్నారు యువత మద్యపానం ధూమపానం గంజాయి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు గ్రామీణ ప్రాంతాల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఎంతోమంది క్రీడాకారులు శిక్షణ ఇస్తూ క్రీడాకారులు క్రీడల్లో ఉద్యోగాలు ఉపాధి రంగాలలో రాణించటానికి కృషి చేస్తున్న పల్లపు నాగేశ్వరావును అభినందించి ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీరాజుద్దీన్,ఇంతియాజ్,( శీధర్,యువకులు శ్రీకాంత్,కరుణాకర్, హరీష్,సాయి,వెం కటేష్,వంశీ ,సమాద్,సాయి,మహేష్,మధు,షకీల్ తదితరులు ఉన్నారు.

# రాయపోల్ మండలంలో బడి పాట

## - ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

## -బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి



**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**

రాయపోల్ మండలంలోని రాంసాగర్, కొత్తపల్లి, రాయపోల్ గ్రామాలలో ప్రాథమిక , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు యువకులతో కలిసి శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు అనంతరం గ్రామ గ్రామ సభ మండల విద్యాలయ కార్యాలయంలో మండల విద్యాధికారి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని , ప్రవేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే అనేక అవకాశాలు ఉన్నాయని ,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటారని , విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందించబడుతుందని , విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్నదని దీనిని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధి కోరకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల రాయపోల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు కొత్తపల్లి ప్రధానోపాధ్యాయులు నాగరాజు సిద్దిపేట జిల్లా దిశా సభ్యులు బాగన్నగారి రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు అంగన్వాడి టీచర్లు ఐకెపి వివో ఏ నర్సింలు పాల్గొన్నారు.

# ఆకుతోటపల్లి గ్రామంలో జయశంకర్ బడిబాట కార్యక్రమం

## ప్రభుత్వ పాఠశాలలే ప్రగతికి మెట్లు ,, ప్రధానోపాధ్యాయులు కామేపల్లి లక్ష్మయ్య

**డిండి / అక్షిత ప్రతినిధి :**

మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ఆకుతోటపల్లి గ్రామంలో 2025 26 విద్యా సంవత్సరంలో పాఠశాల బలోపేతం చేయడంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కామేపల్లి లక్ష్మయ్య ర్యాలీ నిర్వహించి గ్రామ సభ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి ఉత్తమ పౌరులను అందించే గొప్ప కర్మాగారం ప్రభుత్వ బడులేనని ఆయన అన్నారు. నాణ్యమైన విద్యను ఒత్తిడి లేకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చుతూ విద్యార్థులకు కేంద్రీ కృత విద్యను అందిస్తామని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో విశాలమైన తరగతి గదులు ఇంగ్లీష్ మీడియం లో విద్యా బోధన ఉచిత పాఠ్యపుస్తకాలు వర్క్ బుక్స్ నోట్ బుక్స్ రెండు జతల ఉచిత యూనిఫాం సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజనం రాగిజావ విద్యార్థులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు విశాలమైన ఆట స్థలం మంచినీటి సౌకర్యం సంస్కృతిక కార్యక్రమాలు వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తామని అలాగే గురుకులాలకు పంపించేందుకు ప్రత్యేక క్లాసులు నిర్వహించి ఉపాధ్యాయులచే మంచి విద్యాబోధన అందిస్తామని విలువైన పాఠ్య పుస్తకాలతో గ్రంథాలయం బాల బాలికలకు ప్రత్యేక టాయిలెట్స్ ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవ, గ్రామ ప్రజలు అంజల్ రావు నారాయణరావు సురేందర్ రావు బాబురావు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బంజారా సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలి

## కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరిన గిరిజన సంఘాల నాయకులు

**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**



జరగబోయే తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో బంజారా సామాజిక వర్గానికి స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కోరిన గిరిజన సంఘాల నాయకులు. కేతావత్ బాబురామ్ నాయక్ కొ్ర.లక్ పతి చౌహన్, ఢిల్లీలో కేసి వేణుగోపాల్ ని అలాగే ఏఐసిసి కార్యాలయంలో రాహుల్ గాంధీ ,సోనియా గాంధీ , మల్లికాహార్జున్ ఖర్గే , తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల్ల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ ని కలిసి లేఖ ఇచ్చారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి బంజారా సమాజం ఎంతో కృషిచేసిందని అలాగే 42 నియోజకవర్గాలలో అధికంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువచ్చారని ఉమ్మడి నల్గొండ జిల్లా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉమ్మడి వరంగల్ ఉమ్మడి మెదక్ జిల్లాలో బంజారా లు అత్యధికంగా ఉన్నారని జరగబోయే మంత్రివర్గ విస్తరణలో లంబాడీలకు స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఖమ్మం మహిళా ప్రాంగణంలో డ్రోన్ ట్రైనింగ్

## ఈవి వెహికల్ మెకానిజం లో ఉచిత శిక్షణలు ప్రారంభం

## -జిల్లా మహిళా ప్రాంగనాధికారిణి డా.వేల్పుల విజేత



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం మహిళా ప్రాంగణంలో ఐటిఐ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులకు డ్రోన్ ట్రైనింగ్ మరియు ఈవి వెహికల్ మెకానిజం లో శిక్షణ ఇప్పించుట కొరకు సన్నాహాలు పూర్తయ్యాయి. ఆసక్తి కల ఐటిఐ పూర్తి చేసిన మహిళ అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తు ఫారాలను ఈ నెల నుండి 12 వరకు మహిళా ప్రాంగణం కార్యాలయం టేకులపల్లి ఖమ్మం నందు సమర్పించవలసిందిగా జిల్లా మహిళా ప్రాంగణాధికారిణి డా.వేల్పుల విజేత ఒక ప్రకటనలో తెలిపారు. అప్లికేషన్ వెంట వారి యొక్క విద్యార్హత- ఐటిఐ సర్టిఫికెట్ కుల ధ్రువీకరణ ఆదాయ ధ్రువీకరణ ఆధార్ కార్డు మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్ జతపరచవలసిందిగా తెలియజేశారు. జిల్లా కలెక్టర్ అనుమతితో ప్రిన్సిపల్ ప్రభుత్వ ఐటిఐ ఖమ్మం వారి సహకారంతో ఇట్టి వినూత్న ట్రైనింగ్ లను ఏర్పాట్లు చేసినట్లుగా వేల్పుల విజేత తెలియజేసినారు. శిక్షణ కాలవ్యవధి ఒక నెల రోజులు మాత్రమే. అర్హత - 1 డ్రోన్ ట్రైనింగ్ - ఏదేనీ ట్రేడ్ లో ఐటిఐ పాస్ అయి ఉండాలి.

2. ఈవి వెహికల్ మెకానిక్ -ఐటీఐ డీజిల్ మెకానిక్ పాస్ అయి ఉండాలి.

నేటి సమాజంలో ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులకు చాలా ఉపాధి అవకాశాలు ఉన్నాయని వాటిని అంది పుచ్చుకోవాలని కోరారు. డ్రోన్ ట్రైనింగ్ ద్వారా వ్యవసాయ ఉద్యానవన శాఖలలో ఉద్యోగాలు పొందేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని వాటిని సాధించడానికి ఈ డ్రోన్ ట్రైనింగ్ చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈవి వెహికల్ మెకానిక్ శిక్షణ ద్వారా నేటి సమాజం లో విరివిగా వాడబడుతున్న ఈవి వెహికల్ మెకానిక్ గా ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అంతే కాకుండా ఈ కార్యక్రమం వారు నైపుణ్యం సంతరించుకొని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడానికి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకునేందుకు కూడా దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ట్రేడ్ లో కేవలం 30 సీట్లు మాత్రమే అందుబాటులో ఉండటంతో అభ్యర్థుల ఎంపిక మెరిట్ ఆధారంగా జరుపబడుతుంది. శిక్షణలు పూర్తిగా ఉచితం. నిరుద్యోగ యువతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వేల్పుల విజేత తెలియజేశారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ - మాజీ ఎంపీ నామ



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

భక్తి భావం త్యాగం సహనం వంటి మానవ విలువలకు ప్రతీక అయిన బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ ప్రజల్లో దయ, కరుణ సేవా గుణాలను పెంపొందించాలని సందేశం ఇస్తుందన్నారు. ఈ పర్వదినం మానవత్వం సమానత్వం దాతృత్వం వంటి విశిష్టతలను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్రను నిర్వర్తించాలని సేవా దృక్పథంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బక్రీద్ సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో శాంతి సేవాభావం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముస్లిం సోదరులు ఈ పర్వదినాన్ని భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని నామ తన ప్రకటనలో పేర్కొన్నారు.

# అమలు కానీ ఆరు గ్యారెంటీల పథకాలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోవడానికి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి ౹ బోసు పల్లి ప్రతాప్

## ఆపరేషన్ సింధూరం ద్వారా భారత్ ప్రపంచ దేశాలలో శక్తివంతమైన దేశంగా ఎదిగింది పోరెడ్డి అర్జున్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం సహా వివిధ పార్టీ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం రోజు ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో గల వైష్ణవి గార్డెన్లో మండల అధ్యక్షుడు గోదాల శేఖర్ రెడ్డి అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడారి జంగయ్య యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో కార్యకర్తలను ఉదెశి%యా%చి స్థానిక సమస్యలపై చర్చించడం జరిగింది. అలాగే అమలు కాని ఆరు గ్యరంటీల పేరుతో



అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేశారని, బిఆర్ఎస్ ప్రభుత్వ గత 10 ఏళ్లు మోసం చేసిన విషయం ప్రజల్లోకి తీసుకపోవాలని, అలాగే 11 సంవత్సరాల లో మోడీ ప్రభుత్వం పేద ప్రజలకు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందిన పథకాలను గ్రామ గ్రామన ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే రాష్ట్ర నాయకులు బోసు పల్లి ప్రతాప్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎలక్షన్లను ఎదుర్కోవడానికి కార్యకర్తలు అందరూ తయారుగా ఉండాలని కోరారు. అదేవిధంగా పోరెడ్డి అర్జున్ రెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ద్వారా భారత్ ప్రపంచ దేశాలలో శక్తివంతమైన దేశంగా గుర్తించబడింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో దొండ రమణారెడ్డి, దండే శ్రీశైలం బాలశివుడు, శ్రీనివాస్ రెడ్డి,విట్టల్ రెడ్డి, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కురుమ సంఘం ఎదురుగా ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫారం

**అడ్డగూడూర్,అక్షిత ప్రతినిధి :**

అడ్డగూడూరు మండల కేంద్రంలో మత్రి గడ్డ కురుమ సంఘం ఎదుట విద్యుత్ ట్రాన్స్ఫారం ప్రమాదకరంగా మారింది. ఈ విద్యుత్ ట్రాన్స్ఫారం మెయిన్ రోడ్డుకు ఉండడంతో అటువైపు వెళ్లే స్థానికులు, వాహనదారులు, స్కూల్ పిల్లలు, మేత మెయ్యడానికి వెళ్లే మూగజీవులు విద్యుత్ ట్రాన్స్ఫారం గుండా వెళుతూ ఉంటాయి. ట్రాన్స్ఫారం చేతికి అందే విధంగా ఉండడంతో ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజల భయాందోళన చెందుతున్నారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫర్ ను ఇక్కడి నుంచి తరలించి ఊరుకు చివరలో మార్చాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. కనీసం విద్యుత్తు ట్రాన్స్ఫారానికి రక్షణ కవచం కూడా లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ను అక్క డ నుంచి తొలగించాలని కోరుతున్నారు.



# బడి బాటలో భాగంగా గ్రామ సభ

## తల్లిదండ్రుల నుండి అనూహ్య స్పందన

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామ ప్రాథమిక , ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు యువకులతో కలిసి ఈ రోజు గ్రామ సభ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిడి ఉపేందర్ జి గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని , ప్రవేట్ పాఠశాలల కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే అనేక అవకాశాలు ఉన్నాయని ,అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలోనే ఉంటారని , విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందించబడుతుందని , విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్నదని దీనిని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధి కోరకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి. గణేష్ , పి. గోపాల్ రెడ్డి , కే. కృష్ణ , స్వర్ణలత తో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి , రమేష్ , జ్యోతి, గ్రామ పెద్దలు మదూరి సోమేశ్వరరావు , సామాజిక కార్యకర్త వేముల సైదులు , గ్రామ పంచాయితి సిబ్బంది , జోగు కిషన్ , భాషకర్ల నరేందర్ రెడ్డి , దేవేందర్ , సింహాద్రి ,వేముల లింగస్వామి , వెంకన్న , బోర్రయ్య , గణేష్,నవీన్ , శ్రీధర్ లింగమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చెయ్యాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశాలు**

**కోడంగల్, అక్షిత ప్రతినిధి :**

కొడంగల్ మండలం కేంద్రంలో పర్యటించిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర దేవాలయ అభివృద్ధిలో భాగంగా ఇళ్లను కోల్పోతున్న కుటుంబాలకు ఇండ్ల స్థలాలను కేటాయించేందుకు చదును చేస్తున్న భూమి, రోడ్ల పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా బుల్కాపూర్ బీటీ రోడ్డు, చిట్లపల్లి తండా వరకు చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణం పనులను కలెక్టర్ పరిశీలించారు. రోడ్ల నిర్మాణ పనుల్లో ఎలాంటి లోటు పాట్లకు తావునీయకుండా నాణ్యతతో చేపట్టాలని అధికారుల సూచించారు. రోడ్ల నిర్మాణ పనులను ఇచ్చిన గడువులోపు పూర్తి అయ్యేలా పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ తో పాటు కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతి ఇఇ సత్యనారాయణ రెడ్డి, డిఈ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ,, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

డిండి /అక్షిత ప్రతినిధి :

డిండి మండలం సింగరాజుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన తృతీయ బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సంస్కృతికి నాభిశిల ఉత్సవం అని ఆయన అన్నారు. గ్రామ ప్రజలను సంరక్షించే పొలిమేర దేవతలను ఈ సందర్భంగా పూజించు కోవడం ఎంతో పుణ్యమని అన్నారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల ప్రతి రూపం నాభిశిల. వేల సంవత్సరాలుగా గ్రామ నిర్మాణంలో అత్యంత పవిత్రంగా పూజించే ఆది దేవుడి ప్రతి రూపం నాభిశిలని ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని గ్రామ ప్రజలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో స్థిరాదాయం పొందాలి...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్...!!



**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

గురువారం కలెక్టర్ బచ్చన్నపేట మండల కేంద్రంలోని పి. ఇందిర సాగు చేస్తున్న మూడు ఎకరాల ఆయిల్ ఫామ్ తోటను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆయిల్ ఫాం సాగు స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుందని, రైతులు నష్టపోవడం జరగదని అందుచేత రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి పెట్టాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 2 వేల మంది రైతులు సుమారు 7000 ఎకరాలలో సాగు చేస్తున్నారని ఈ ఆర్థిక సంవత్సరంలో 2025 26 కు గాను 3,500 ఎకరాల లక్ష్యంగా పెట్టుకొని 45 మంది రైతుల 1716 ఎకరాల ను గుర్తించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫాం సాగు రైతులతో మాట్లాడారు. కోతుల బెడద ఉండదని వడగండ్ల వానలు వచ్చిన ఆయిల్ ఫామ్ కు నష్టం ఉండదని తెలియ చెప్పారు. కలెక్టర్ వెంట ఆయిల్ ఫామ్ ఉద్యాన అధికారి రవికాంత్ ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ అధికారి శశి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

## మండల విద్యాధికారి పానుగోతు నరసింహనాయక్




**మాడ్గులపల్లి/తిప్పర్తి, అక్షిత న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలల లోనే విద్యార్థులకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తిప్పర్తి మండల విద్యాధికారి పానుగోతు నరసింహనాయక్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తిప్పర్తి మండల కేంద్రంలో ఉపాధ్యాయులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల మోజులో పడి ఆర్థిక ఇబ్బందులు కొన్ని తెచ్చుకోవద్దన్నారు. ప్రభుత్వ పాఠశాలలో వేట పాఠశాలకు దీటుగా అనుభవజ్ఞులైన అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. విద్యతో పాటు విద్యార్థులకు పౌష్టిక విలువలు కలిగిన మధ్యాహ్నం భోజనం ఉచిత పుస్తకాలు నోటు పుస్తకాలు రెండు జతల ఏకరూప దుస్తులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణశ్రీ, మాధవి, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేక అధికారిని రాజేశ్వరి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,అంగన్వాడీ టీచర్లు,ఆశా వర్కర్లు ఎపిపిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

